




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ



RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
B. ANIL KUMAR CHAIRMAN & CHIEF EDITER 7702866885 9059324231
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డీస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 19, జూన్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


# శాంతియుత పరిష్కారం

అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ ఏకపక్షంగా ఇరాన్‌పై దాడులు చేయడం దుర్మార్గం, గర్హనీయం. నెతన్యాహు సర్కారు గాజాలో మొదలుపెట్టిన నరమేధాన్ని క్రమంగా విస్తరిస్తూ పశ్చిమాసియాను అగ్నిగుండంగా మార్చేసింది. యుద్ధాలను ఆపేస్తానంటూ గద్దెనెక్కిన ట్రంప్ వాటికి మరింతగా ఆజ్యం పోస్తూ ప్రపంచానికే పెనుముప్పుగా పరిణమిస్తున్న విధ్వంసాలకు మద్దతుగా నిలవడం గర్హనీయం.అమెరికాను ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి ట్రంప్ అనుసరించిన సుంకాల యుద్ధం స్వదేశంలోనే వ్యతిరేకతను తెచ్చిపెట్టింది. ఉక్రెయిన్ యుద్ధం ఆపానన్న ప్రకటనలు ఆచరణ రూపం దాల్చలేదు. ఈ పరిస్థితుల్లో నెతన్యాహు భుజాలపై నుంచి ఇరాన్‌తో యుద్ధం చేస్తున్నాడు. ఐదు రోజుల క్రితం ఆకస్మికంగా దాడి చేసి తాజా ఉద్రిక్తతలకు నాంది పలికిన ఇజ్రాయిల్ అణ్వస్త్రాల తయారీకి ఇరాన్ చేరువలో ఉన్నందున ఆ ప్రయత్నాలను అడ్డుకోవడం, ఇరాన్ సుప్రీం నేత, మత పెద్ద ఖమేనీ కనుసన్నల్లోని ప్రభుత్వాన్ని పడగొట్టడం లక్ష్యాలుగా దాడులు చేసినట్టు నెతన్యాహు ప్రకటించుకున్నారు. ఆకస్మిక దాడులతో ఇరాన్ కీలక ఆర్మీ కమాండర్లను కోల్పోయింది. అణుకేంద్రాన్ని, దక్షిణ ఇరాన్‌లోని ప్రపంచంలోనే అతి పెద్ద సహజవాయు క్షేత్రాన్ని, టెహ్రాన్ వెలుపల చమురు డిపోను ఇజ్రాయిల్ సైన్యం పేల్చివేసింది. ఇరాన్ ప్రతిదాడులు చేయడంతో టెల్ అవీవ్ కూడా వణికిపోతోంది. రెండు దేశాల రాజధానుల్లోని పౌరులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్





## తెలంగాణ నీటి హక్కులపై రాజీపడేది లేదు

**గోదావరి-బనకచర్ల అంశంలో సీఎం రేవంత్ స్పష్టం**
**చంద్రబాబుకు సూచన-**
**కేంద్రంలో బలం వేరే, హక్కుల రక్షణ వేరే**

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ తరచూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు (బుధవారం) జరిగిన అఖిలపక్ష ఎంపీల సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం, ఈ వ్యవహారంపై గట్టిగానే స్పందించారు.

**ఏపీ ప్రాజెక్టులకు మద్దతే – ఒక్క నిబంధనతో**

రెవంత్ రెడ్డి మాట్లాడుతూ, "ఏపీ ప్రాజెక్టులకు మేము అడ్డుకాదు. కానీ ముందుగా వారు మా ప్రాజెక్టులకు నిరభ్యంతర పత్రాలు ఇవ్వాలి. వారు సహకరిస్తే, మేమూ అదే సహనంతో వ్యవహరిస్తాం," అని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాలు పరస్పర గౌరవంతో వ్యవహరించాలని సూచించారు.

**చంద్రబాబుకు సూచన– కేంద్రంలో బలం వేరే, హక్కుల రక్షణ వేరే**

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకి సూచిస్తూ, "మీరు కేంద్రంలో బలంగా ఉండవచ్చు. మోదీ గారికి మీ మాట ప్రాధాన్యత ఉండొచ్చు. కానీ దాని ఆధారంగా మా హక్కుల్ని తుంచుతామనుకోవడం తప్పు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే న్యాయస్థానాల వరకూ వెళ్తాం," అని హెచ్చరించారు.

**గతపు ఒప్పందాలవల్లే ఇబ్బందులు**

గతంలో జరిగిన పొరపాట్లు ఈరోజు సమస్యలుగా మారాయని సీఎం అన్నారు. "2019లో అప్పటి సీఎం కేసీఆర్ జగన్‌తో కలిసి గోదావరి జలాలను రాయలసీమకు తరలించేందుకు ప్రాథమిక చర్చలు జరిపారు.

## అల్లూరిలో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు కీలక నాయకురాలు మృతి



## నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- 1912కు ఫోన్ చేస్తే విద్యుత్ సమస్య పరిష్కారం
- 20 వేల మెగా వాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు
- విద్యుత్ అంబులెన్స్‌ల ఆవిష్కరణ, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించిన డిప్యూటీ సిఎం.




అక్షర విజేత ఖమ్మం:

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి లతో కలిసి విద్యుత్ అంబులెన్స్ లను ఆవిష్కరించి, విద్యుత్ ఉద్యోగుల హెల్త్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ– వరదల సమయంలో ఎవరు ఊహించని వేగంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యుత్ శాఖలో పారదర్శకత తీసుకొని వచ్చిందని, విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు సమయం కేటాయిస్తామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ సరఫరా చాలా కీలకమని,

## వన మహోత్సవ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి





## బనకచర్లపై తాడోపేడో

- ఏపీపై తెలంగాణ గుర్రు
- అక్రమ ప్రాజెక్టుపై సమరం
- నేడు ఎంపీలతో భేటీ
- సీఎంతోపాటు కేంద్రమంత్రుల రాక
- నీటిపారుదల శాఖ కార్యాచరణ

# బనకచర్లపై తాడోపేడో

**అక్షర విజేత, హైదరాబాద్:**

గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏపీతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే పలుమార్లు లేఖలు రాసిన సర్కారు, ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసింది. సీడబ్ల్యూసీకి ఫిర్యాదు చేసింది. అయినా బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ సర్కారు రూ.82 వేల కోట్లతో సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను తయారు చేసింది. కేంద్ర జలశక్తి శాఖతోపాటు సీడబ్ల్యూసీకి పంపినట్టు సమాచారం. అయితే బనకచర్ల డీపీఆర్ తమకు అందలేదని సీడబ్ల్యూసీ చెబుతున్నది. సీడబ్ల్యూసీ, తెలంగాణ నీటిపారుదల శాఖల మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి. ట్రిబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ సర్కారు చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా అభ్యంతరాలను చెప్పారు. సీఎం రేవంత్ ఉత్తరాలు రాశారు. జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను సైతం కలిశారు. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలంగాణ సర్కారు అంచనా. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి–బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అ అంశాల ఆధారంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాచరణకు దిగింది. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దీనికి సీఎం రేవంత్‌తోపాటు కేంద్ర మంత్రులు జి కిషన్‌రెడ్డి, బండి సంజరుని సైతం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆహ్వానించారు. బనకచర్ల డీపీఆర్‌కు కేంద్ర జల సంఘం అనుమతులు ఇవ్వకుండా అడ్డుకునేందుకు ఎంపీలకు ప్రత్యేకంగా పీపీటీ ఇస్తున్నట్టు తెలిసింది. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను ఈనెల 3న కలిసిన సంగతి తెలిసిందే. ఇందుకు సదరు కేంద్ర మంత్రి స్పందిస్తూ డీపీఆర్ ఇంకా అందలేదనీ, అది వచ్చాక నీటి కేటాయింపుల్లో ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలు, ట్రిబ్యునల్ తీర్పులు, అంతర్ రాష్ట్ర ఒప్పందాలతోపాటు 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాలను పరిగణనలోకి తీసుకున్నాకే సమీక్షిస్తామని సర్కారు అంటున్నది. కాగా బనకచర్ల విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు ఇప్పటికే అసహనం వ్యక్తం చేశారు. మిగులు జలాలను వాడుకుంటే తెలంగాణ వారికి అభ్యంతరం ఎందుకంటూ మీడియాతో వ్యాఖ్యలు చేశారు. బనకచర్లకు కేంద్రం సానుకూలంగా ఉందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో పార్లమెంటు ఎంపీలతో పీపీటీని ఏర్పాటు చేసినట్టు మంత్రి ఉత్తమ్ తెలియజేశారు.

# అల్లూరిలో ఎన్‌కౌంటర్.. మావోయిస్టు కీలక నాయకురాలు మృతి

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఓవైపు ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేసి..శాంతిచర్చలకు పిలువాలని మావోయిస్టు కేంద్ర కమిటీ, పలు పౌరసంఘాలు తెలియాజేస్తున్నా.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడవుల్లో మారణకాండను ఆపడంలేదు. తాజాగాఅల్లూరి జిల్లా రంపచోడవరం మండలం సమీపంలో జరిగిన పోలీసుల ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు ఉదయ్, జోనల్ కమిటీ సభ్యురాలు అరుణ ఉన్నట్లు సమాచారం. ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి మిగిలిన మావోయిస్టులు పరారైనట్లు తెలుస్తోంది. 3 ఏకే 47 ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇవాళ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం, మారేడుమిల్లి మండలాల సరిహద్దులో భీకర ఎన్‌కౌంటర్ జరిగింది.. కొండమొదలు, చింతకూరు, కొయ్యలగూడెం అటవీ ప్రాంతాల్లో మావోయిస్టు అగ్ర నేతలు సంచరిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు అల్లూరి జిల్లా పోలీసులు, గ్రేహౌండ్స్ సిబ్బందితో కలిసి మంగళవారం రాత్రి నుంచి కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. ఈ క్రమంలోనే ఇవాళ ఉదయం వారికి మావోయిస్టులు ఎదుయపడగా.. ఇరువర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి.

# వన మహోత్సవ లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీ.ఎఫ్.ఓ వికాస్ మీనాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా 2025 – 2026 వార్షిక సంవత్సరానికి ఆయా శాఖల వారీగా వన మహోత్సవం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 545 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. వన మహోత్సవంను ప్రాధాన్యత అంశంగా భావిస్తూ, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం అయి ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు, సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా నర్సరీలను, వైకుంఠధామాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని అన్నారు. నాటిన మొక్కల స్థితిగతులను తప్పనిసరిగా పరిశీలన చేయాలని, వన మహోత్సవం అమలు తీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. నాటిన మొక్కలు ఏ స్థితిలో ఉన్నాయన్నది తెలియజేస్తూ వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయతీని విధిగా సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించాలన్నారు. ఎక్కడైనా మొక్కలు ఎండిపోయి ఆనవాళ్లు కోల్పోతే, అందుకు గల కారణాలను అన్వేషించాలని, ఆ తప్పిదాలు మళ్ళీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని అన్నారు. గత సంవత్సరం మొక్కలు నాటిన ప్రదేశాలతో పాటు, ప్రస్తుత సంవత్సరంలో మొక్కలు నాటనున్న ప్రాంతాలలో తప్పనిసరిగా వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనాన్ని పెంపొందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అప్పుడే వన మహోత్సవం లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. కేవలం గుంతలు తవ్వి, మొక్కలు నాటి, వాటికి నీటిని అందించడంతోనే సరిపెట్టుకోకుండా, సాసరింగ్, ఫెన్సింగ్, మొక్కలకు సపోర్ట్ కర్రలను అమర్చడం వంటి వాటిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మొక్కల పెంపకం కోసం అందుబాటులో ఉన్న అన్ని వనరులు, కాంపోనెంట్ లను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దినాలు ఎక్కువ మొత్తంలో లభించడమే కాకుండా గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్లాక్ ప్లాంటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చే 2026 లో చేపట్టే వన మహోత్సవం కోసం ఇప్పటి నుండే నర్సరీలలో మొక్కల పెంపకం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నవంబర్ నెల నాటికి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కూడా నర్సరీ నిర్వహణ చేపట్టాలని కమిషనర్ దిలీప్ కుమార్ ను ఆదేశించారు. వన మహోత్సవం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా అంకిత భావం, సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. సమీక్షా సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు






మన దగ్గర నిరంతరాయ విద్యుత్ సరఫరా అన్ని వర్గాలకు అందించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టామని, సాంకేతిక సమస్యలు, వాతావరణ పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పుడు మరమ్మత్తు పనులు చేసే సమయంలో కార్మికులకు ప్రమాదాలు జరగకుండా తప్పని సరిగా భద్రతా చర్యలు పాటించాలని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మేన్ నుంచి సీఎండి వరకు కోటి రూపాయల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని అన్నారు. కే.టి.పి.ఎస్. స్టేజి 7 వరకు, హైడల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు మొత్తం గత ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన విద్యుత్ పాలసీ తీసుకొని వచ్చామని తెలిపారు. 2023 లో 15 వేల మెగావాట్ల విద్యుత్ పీక్ డిమాండ్ ఏర్పడిందని, 2025 మార్చి లో ఇది 17 వేల 162 మెగా వాట్లకు చేరుకున్నప్పటికీ ఎక్కడ విద్యుత్ కోతలు కాకుండా చూసుకున్నామని అన్నారు. 2029–30 నాటికి 26 వేల మెగా వాట్లు, 2034–35 నాటికి 33 వేల 773 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడుతుందని అంచనాతో విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని, లక్ష కోట్ల రూపాయల వరకు ఇప్పటికే సోలార్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నామని అన్నారు. బ్యాటరీ స్టోరేజ్ వంటి నూతన విద్యుత్ ఉత్పత్తి రంగాలను కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు. వ్యవసాయ పంప్ సెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం 11 వేల 500 కోట్ల చెల్లిస్తుందని అన్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా కోసం ప్రజా ప్రభుత్వం 2293 కోట్లను విద్యుత్ శాఖకు చెల్లించిందని అన్నారు. ప్రతి సంవత్సరం అన్ని వర్గాలు కలిపి దాదాపు 14 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు. 1912 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేస్తే విద్యుత్ అంబులెన్స్ వచ్చి మరమ్మత్తు పనులు పూర్తి చేస్తుందని, అంబులెన్స్ లో అవసరమైన సామాగ్రి, ఇంజనీర్, ట్రాన్స్ఫార్మర్ అందుబాటులో ఉంటాయని అన్నారు.

ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాన్యుల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్ శాఖ పని తీరు కీలకమని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఆకాంక్షలకు అనుగుణంగా విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. ఆర్టిసి కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే కోటి రూపాయల బీమా వస్తుందని, విద్యుత్ శాఖలో కూడా ఈ పథకం అమలు అవుతుందని, మిగిలిన శాఖలలోని ఉద్యోగులకు కూడా ఇది అమలు చేయాలని అన్నారు.టీ.జి. ఎన్.పి.డి. సి.ఎల్. సిఎండి కె. వరుణ్ రెడ్డి మాట్లాడుతూ

గత సంవత్సరం సెప్టెంబర్ లో వచ్చిన వరదల సమయంలో ఖమ్మం సర్కిల్ పరిధిలో 30 కోట్ల రూపాయల మేర నష్టం జరిగిందని, విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనిచేసి వారం రోజులలో ప్రతి గ్రామంలో విద్యుత్ సరఫరా పునర్వ్యవస్థీకరించారని తెలిపారు.

ఓవర్ లోడింగ్ సమస్య ఉన్న దగ్గర నూతన లైన్స్, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకున్నామని, వేసవి కాలంలో అత్యధికంగా డిమాండ్ వచ్చినప్పటికీ ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేసుకున్నామని అన్నారు.

1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు విద్యుత్ అంబులెన్స్ దోహదపడతాయని, ప్రతి అంబులెన్స్ లో సిబ్బందితో పాటు అడ్వాన్సు టూల్ కిట్ అందుబాటులో ఉంటుందని అన్నారు. విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద భీమా అందించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేశామని, ప్రతి సిబ్బందికి అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం ఎలక్ట్రికల్ సేఫ్టీ టూల్ కిట్లను విద్యుత్ సిబ్బందికి మంత్రి అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత పరిష్కారం

ఇజ్రాయిల్ గూఢచారి సంస్థ మొసాద్ కార్యాలయం సైతం ఆహుతైంది. అమెరికా, ఇజ్రాయిల్‌లు ప్రచారం చేసుకున్న ఐరన్ డోమ్ రక్షణ ఉన్నా టెల్ అవీవ్ కకావికలం కావడం గమనార్హం. జి–7 సదస్సు నుంచి హుటాహుటిన వాషింగ్టన్‌కు ట్రంప్ వెళ్లిపోవడం, టెహ్రాన్‌ను ఖాళీ చేయాలంటూ ట్రంప్, ఇజ్రాయిల్ హెచ్చరించడం ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

నెతన్యాహు వాదన అబద్ధమనడానికి అణుబాంబు తయారీకి దరిదాపుల్లో కూడా ఇరాన్ లేదని సాక్షాత్తు అమెరికా ఇంటెలిజెన్స్ చీఫ్ కొన్ని వారాల క్రితమే ప్రకటించడం రుజువు. ఏ దేశంలోనైనా పాలకులను నిర్ణయించుకునేది ఆ దేశ ప్రజలే. ఒక దేశంలో ప్రభుత్వాలను మార్చాలని మరో దేశం ప్రయత్నించడం ఆ దేశ సార్వభౌమత్వంపై, అంతర్జాతీయ న్యాయ సూత్రాలపై దాడే. ఇరాక్‌లో రసాయన ఆయుధాలున్నాయంటూ సద్దాం హుస్సేన్ ప్రభుత్వాన్ని కూల్చివేసేందుకు అమెరికా పన్నిన కుయుక్తులు అందరికీ తెలిసినవే. ఇప్పుడు ట్రంప్ వత్తాసుతో ఇజ్రాయిల్ చేస్తున్నదీ అదే. యుద్ధం ఆగితే.. గద్దె దిగి.. యుద్ధ నేరాలను ఎదుర్కొనే స్థితిలో ఉన్న నెతన్యాహు సాగిస్తున్న దమనకాండ అత్యంత గర్హనీయం. హమాస్ పేరుతో గాజాపై, హౌతీల పేరుతో యెమెన్‌పై విరుచుకుపడి, పాలస్తీనాలో 55 వేల మందికిపైగా%ా% అందునా చిన్నారులు, మహిళలను ఊచకోత కోసిన ఇజ్రాయిల్ పాపాలు చరిత్రలో ఎప్పటికీ చెరగని చీకటి అధ్యాయానికి గుర్తుగా నిలిచిపోయేవే. చమురుపై ఆధిపత్యం కోసం, పశ్చిమాసియాపై పట్టుకోసం ఇజ్రాయిల్ నరమేధాన్ని ప్రోత్సహిస్తున్న అమెరికాతోపాటు పశ్చిమ దేశాల పాపం కూడా చిరకాలం నిలిచిపోయేదే.

గతంలో ఇరాన్‌తో ఒబామా కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఏకపక్షంగా రద్దు చేసి సమస్యకు కారణమయ్యిందీ, యుద్ధాల నుంచి ప్రపంచాన్ని విముక్తి చేస్తానంటూ బీరాలు పలికిందీ ట్రంపే. ఇజ్రాయిల్‌కు వత్తాసు పలుకుతూ%ా% ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేస్తుండటంపై సగటు అమెరికన్లతోపాటు స్వపక్షంలోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

అమెరికాతో అణుచర్చలు సాగుతున్న సమయంలో రెండు రోజుల్లో ఆరోదఫా కీలక చర్చలతో సమస్యకు పరిష్కారమవుతుందని ఆశిస్తున్న వేళ ఇజ్రాయిల్ చేపట్టిన దాడులు ప్రపంచ శాంతికి భంగకరం. పర్షియన్ గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై దాడులు, హోర్ముజ్ జలసంధిని మూసివేయడం ద్వారా ఒమన్ గల్ఫ్‌లోని ట్యాంకర్లను లక్ష్యం చేసుకోవడం ద్వారా ఇరాన్ ప్రతీకారం తీర్చుకుంటే భద్రతతోపాటు ప్రపంచాన్ని మరింత ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేసేదే. ఈ పరిణామాలతో పెట్రో ధరలు 40 శాతం పెరగొచ్చని అంచనా. 80 శాతం దిగుమతులపై ఆధారపడిన భారత్ ఆర్థిక వ్యవస్థకూ అశనిపాతమే! తన రాజకీయ అవసరాల కోసం ప్రపంచ శాంతిని పణంగా పెట్టిన నెతన్యాహును, చిరకాల మిత్రదేశమైన ఇరాన్‌నూ ఒకే గాటన కట్టడం ఎంతమాత్రం 'విశ్వగురు'కు తగదు. ఇండియా, పాక్ యుద్ధాన్ని ఆపేశానంటూ తాజాగా మరోసారి చెప్పుకున్న ట్రంప్ వ్యాఖ్యలను పార్లమెంట్ సాక్షిగా ఖండించాల్సిన ప్రధాని అమెరికా తొత్తులా మూగనోము పట్టడం సిగ్గుచేటు. ప్రపంచ శాంతికి పెనుముప్పుగా మారిన ఇజ్రాయిల్ వైఖరిని అన్ని అంతర్జాతీయ వేదికలపై ఎండగట్టి, సంబంధాలను తెగతెంపులు చేసుకోవడంతోపాటు ప్రపంచ దేశాలతో కలిసి ఒత్తిడి చేయడం ద్వారా టెహ్రాన్ %–% టెల్ అవీవ్‌ల మధ్య మంటలను ఆర్పి, శాంతియుత పరిష్కారం కనుగొనడంలో భాగస్వామిగా మారడం భారత్ ప్రయోజనాలకు తక్షణ అవసరం.

# తెలంగాణ నీటి హక్కులపై రాజీపడేది లేదు



బనకచర్ల ప్రాజెక్టుకు అటువంటి చర్చలే పునాదిగా మారాయి," అని గుర్తు చేశారు. అప్పటి వార్తా కథనాలను కూడా ఆయన ఉదహరించారు.

**అపెక్స్ కౌన్సిల్ సమావేశంపై తీవ్ర అభ్యంతరం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, 2016 సెప్టెంబర్ 21న కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గోదావరి నదిపై కీలక వ్యాఖ్యలు చేసినట్లు సీఎం రేవంత్ గుర్తు చేశారు. "ఏటా గోదావరిలో సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోతుందన్న అభిప్రాయాన్ని కేసీఆర్ వ్యక్తం చేశారు. ఆ సమావేశానికి అప్పటి నీటిశాఖ మంత్రి హరీశ్ రావు కూడా హాజరయ్యారు," అని రేవంత్ వివరించారు.2019 ఆగస్టు 13న, కేసీఆర్ 'రాయలసీమను రత్నాల సీమగా మార్చుతాం' అంటూ చేసిన ప్రకటనను రేవంత్ ప్రస్తావించారు. అనంతరం ప్రగతి భవన్‌లో కేసీఆర్, జగన్ నాలుగుసార్లు భేటీ అయ్యారని, ఆ భేటీల్లో గోదావరి జలాలను రాయలసీమకు తరలించాలన్న అభిప్రాయానికి వచ్చారని చెప్పారు. ఈ భేటీల వివరాలను, ఆనాటి మంత్రులు ఈటల రాజేందర్, బుగ్గన రాజేంద్ర ప్రసాద్ మీడియా ముందు వెల్లడించారని గుర్తు చేశారు.ఆ భేటీల ఆధారంగా రూపొందించిన నోట్స్‌ను హక్కుగా భావించి, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణకు సమస్యగా మలచేందుకు యత్నిస్తోందని ఆయన విమర్శించారు."ఈ వ్యవహారానికి సంబంధించిన అధికారిక పత్రాలను అవసరమైనవారికి అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని సహా కేంద్ర నేతలను కలిసి ఈ అంశాన్ని వివరించనున్నాం. రాజకీయ వ్యవస్థలో న్యాయం జరగకపోతే, కోర్టుల సహాయాన్ని తీసుకుంటాం. ఇది వ్యక్తిగత పోరాటం కాదు %–% ఇది రాష్ట్ర ప్రయోజనాల కోసం సాగే సంఘటిత పోరాటం కావాలి," అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**వెనుకబడే ప్రసక్తి లేదం తగిన కార్యాచరణ సిద్ధం**

"మేము రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని మార్గాలు అన్వేషిస్తున్నాం. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం. అవసరమైతే సుప్రీంకోర్టు సహాయాన్ని కోరుతాం. దేశంలోని నిపుణులైన న్యాయవాదులను నియమించేందుకు సిద్ధంగా ఉన్నాం," అని సీఎం వివరించారు.

**ఒకే లక్ష్యం – రైతుల నీటి హక్కుల రక్షణ**

విపక్షాలతో సంపూర్ణ సమన్వయంతో ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని సీఎం స్పష్టం చేశారు. రాజకీయ భేదాలు పక్కన పెట్టి, రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. "రైతుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు. వారిపై రాజీ పడలేం," అని తేల్చిచెప్పారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు



- ప్రతిభకు పేదరికం అడ్డు కాదు.
- ప్రజా ప్రభుత్వంలో ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యా బోధన
- ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, పంపిణీ చేసిన
- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**అక్షర విజేత ఉప్పల్:**

ఉప్పల్ శాంతినగర్ విద్యార్థులకు లోని పాఠశాల లొ పాఠ్యపుస్తకాలు ను అందజేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి .విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతో మాత్రమేసాధ్యమవుతుందన్నారు.ఉప్పల్ లోని శాంతినగర్ ర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను మంగళవారం పంపిణీచేసిమాట్లాడారు.అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు మరియు సహకరించిన తల్లిదండ్రులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అభినందించారు .గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులనుపాఠశాలకుచేరాయన్నారు. విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపెట్టిన ప్రత్యేకదృష్టికినిదర్శనమన్నారు.ఉప్పల్ లో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు అందుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనం, విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు జోషి , ,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్ , లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, ప్రేమ్, అలుగుల అనిల్ కుమార్, అల్వాల్ భాస్కర్,జనగాంరామకృష్ణ,అనిత ,రుతమాం ,సుశీల,ఉమ,బల్మల,నాగారం వెంకటేష్, కుశంగుల సతీష్ ముదిరాజ్, వెంకటేష్ సెట్,ప్రశాంత్ రెడ్డి, బజార్ నవీన్ గౌడ్, బొడిగె మల్లేష్, మోహన్,వంశి గౌడ్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి



**అక్షర విజేత ఖమ్మం:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి బుధవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి డిప్యూటీ సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రిగా నియామకమైన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ని కలిశానని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మం పర్యటనలో ఉన్నారని తెలుసుకొని హైదరాబాద్ నుంచి వచ్చి మర్యాద పూర్వకంగా కలిశానని క్యాంపు కార్యాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి మీడియా ప్రతినిధులకు తెలిపారు.త్వరలో ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులతో సంప్రదించి ఒక తేదీ ఖరారు చేసుకుని, జిల్లా సమీక్షా సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.అంతకుముందు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి వాకిటి శ్రీహరిని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు.



# జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో భారీగా ఇండ్ల కూల్చివేతలు

- -బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం
- -నిరుపేదల ఇండ్ల జోలికి వస్తే సహించేది లేదు.
- -పేదల ఇండ్ల విషయంలో ప్రభుత్వం మరియు అధికారులు మానవతా దృక్పథంతో మెలగాలి..





**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం , జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జోరుగా ఇండ్ల కూల్చివేతలు జరుగుతున్నాయి. దీనికి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పేదల ఇల్లు కూల్చివేతలకు నిరసనగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చ్జేయడం జరిగింది.జవహర్ నగర్లో దాదాపు 35 సంవత్సరాల క్రితం కూలి నాలి చేసుకుని జీవనం కొనసాగించే నిరు పేదలు ప్రభుత్వ స్థలంలో పూరి గుడిసెలు నిర్మించుకొని నివసిస్తున్న క్రమంలో అప్పుడు కూడా ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు పెడితే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం పేదలకు అండగా ఉండి జవహర్ నగర్ లోని వివిధ బస్తీలను కాపాడి నిలబెట్టడం జరిగింది. ఇది జగమెరిగిన సత్యం.గత కొద్ది రోజులుగా రెవెన్యూ అధికారులు వివిధ కారణాలతో పేదల ఇళ్లపై నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ కూల్చివేతలకు పాల్పడడం విచారకరం.జవహర్ నగర్ ప్రత్యేక గ్రామ పంచాయతీగా 20 సంవత్సరాలు ఆ తరువాత 5 సంవత్సరాలకు పైగా మున్సిపల్ కార్పొరేషన్ గా ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి టాక్స్ లు,కరెంటుబిల్లులు,నీటిబిల్లులుకడుతూనివసిస్తున్నారు.దాదాపు 100కు పైగా బస్తీలుగా ఏర్పడి దాదాపు 3 లక్షల వరకు జనాభా ఉన్న జవహర్ నగర్ లోని ప్రజలు ఇంకా అభద్రతభావం లోనే ఉన్నారు.ఇప్పటికైనా ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని మరియు అధికారులను జవహర్ నగర్ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలకు అండగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామనిహెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి మరియు వివిధ మోర్చాలలో వివిధ స్థాయిల్లో బాధ్యతలు కలిగిన నాయకులు మహేందర్ యాదవ్, సంతోష్ గుప్తా, దొంతమల్ల రాంబాబు, రంగుల శంకర్ నేత, ముత్యం సుజాత, మరాటి బాబు, అశోక్ గౌడ్, వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, మహేష్ గౌడ్, శ్రావణ్ కుమార్ పటేల్, గంప రాజశేఖర్, గొల్లెన శేఖర్, ఓరుగంటి లత, లక్ష్మి రెడ్డి, రాజు నాయక్, రాహుల్ సింగ్, రామకృష్ణ, శివ శంకర్, పుల్లూరి అనిల్, మచ్చ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో 175 దరఖాస్తులు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక చేపట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలను పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ మన్నే ఉషా శారద తెలిపారు.బుధవారం ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు,పెగళ్ళపాడు గ్రామములలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతులు నుండి దరఖాస్తులను సేకరించినట్లు ఆమె తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులు దోహద పడతాయని సూచించారు. ఈ సదస్సులో బనిగండ్లపాడు నుంచి 109 దరఖాస్తులు పెగళ్ళపాడు నుండి66 దరఖాస్తులు వచ్చినట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.కార్యక్రమంలో ఆర్ ఐ సంఘపు రవికుమార్, రాజశేఖర్, వరలక్ష్మి,జూనియర్ అసిస్టెంట్ శిరీష, స్థానిక నాయకులు, గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు

## మా దోస టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీఆర్



**అక్షర విజేత, కాప్రా:**

ఉప్పల్ నియోజకవర్గం హెచ్ బి కాలనీ ఎన్టీఆర్ సర్కిల్ మెయిన్ రోడ్డులో మా దోస టిఫిన్ సెంటర్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.బుధవారం జరిగిన టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎంపీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమం లో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అంజయ్య ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధన్పాల్ రెడ్డి ,సీత రామ్ రెడ్డి,భూపాల్ రెడ్డి ,డి ఉదయ్ కిరణ్ ,అల్లూరయ్య,అనిల్గుప్తా,శ్రవణ్ గౌడ్,వెంకటేష్ ,సమ్మయ్య ,సురేష్ గౌడ్,నిక్కీగౌడ్,జెమినీ ,గణేష్ ,మల్లేష్ ,యాకుబ్బుబ్బన్న,రాజు ,వేణు ,మహేష్ ,బాబు సునీత ,రజిత ,సునీత,గణేష్, సంపత్,పాల్గొన్నారు.

# గిడ్డంగులలో ధాన్యాన్ని నిల్వ చేసుకున్నట్లయితే రైతులు అధిక లాభాలను పొందవచ్చు



**జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డా.ఏ మరియాదాస్**

**అక్షర విజేత గరిడేపల్లి**

కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో బుధవారం నాడు డబ్ల్యు డి ఆర్ ఏ(వేర్ హౌజ్ డెవలప్మెంట్ రెగ్యులేటరీ యాక్ట్) %డ% ఎన్ డబ్ల్యు ఆర్ (నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్) పై రైతులు, వ్యాపారులు మరియు పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారని కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ (%చీఞూఎవీ%) నుండి జాయింట్ డైరెక్టర్ డా : ఏ మరియాదాస్ ముఖ్య అతిథిగా పాల్గొని నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ది పొందొచ్చు అనే విషయాలను తెలియచేశారు మరియు పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా తెలియచేశారు. అలాగే రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం దాన్యం చీడ పురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ధాన్యం నిల్వ పై ప్రతి ఒక్కరూ సరైన అవగాహన కలిగి వుండాలి అని, నిల్వ సమయంలో ఉపయోగించే హెర్మటిక్ బ్యాగ్ ల ఉపయోగాల గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆదర్శ్, కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ నేగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్ తీసుకునే విధానాన్ని మరియు ఆ రిసిప్ట్ ద్వారా గోదాములో నిలువ చేసుకోవడమే కాకుండా నిలువచేసిన ధాన్యానికి లోన్ తీసుకునే అవకాశం రైతులకు ఉంటుందని తెలియజేశారు. ఈ రిసిప్ట్ ద్వారా ఆన్లైన్ ( ఈ- ఎన్ ఏ ఎం ) లో కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్మకం చేసుకోవచ్చు అనే విషయాలను రైతులకు తెలియచేశారు. అనంతరం రైతుల బృందంను నేరెడుచేర్ల లో గల స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగులను సందర్శిప చేసి ధాన్యం నిల్వ యాజమాన్యం గురించి ప్రాక్టికల్గా అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు డి ఆదర్శ్, ఏ కిరణ్, డా టి మాధురి, సి హెచ్. నరేష్ మరియు వివిధ గ్రామాలకు చెందిన 50 రైతులు పాల్గొన్నారు.

## వార్డ్ 3 సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డ్ 3 కి చెందిన పలువురు స్థానికులు ఎమ్మెల్యే శ్రీగణేష్ ను బుధవారం ఆయన నివాసంలో కలిసారు. ముఖ్యంగా వార్డ్ 3 లో తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించాల్సిందిగా ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్నా తాను అన్ని వేళలా అందుబాటులో ఉంటానని శ్రీగణేష్ హామీ ఇచ్చారు.

## రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలో దారుణం

### ఆస్తి కోసం కన్న తండ్రిని చంపిన కొడుకు



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులుమామిడి గ్రామంలో దారుణం తండ్రిని దారుణంగా హత్య చేసిన కొడుకు శేఖర్, అదుపులో నిందితుడు. తనకు ఉన్న అరా ఎకరా పొలాన్ని అమ్మేస్తామని కొంతకాలంగా తండ్రి ,జంగయ్యను కొడుకు శేఖర్ అడిగేవాడు ,తండ్రి పొలం అమ్మేందుకు అంగీకరించకపోవడంతో అర్ధరాత్రి తలపై రాయితో కొట్టి దారుణ హత్య చేశాడు శేఖర్ పోలీసుల అదుపులో కొడుకు శేఖర్, సంఘటన స్థలానికి చేరుకున్న కందుకూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**అక్షర విజేత రామకృష్ణాపూర్**

రామకృష్ణాపూర్ పట్టణంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంచిర్యాల జిల్లా 4 వ మహాసభల పోస్టర్ ల ను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 21,22, తేదీలలో మంచిర్యాల జిల్లా నాలుగవ మహాసభలు మంచిర్యాలలో నిర్వహించడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య. పాల్గొని ప్రసంగించెదరని అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు పరచాలని ఈ మహాసభలో తీర్మానాలు చేస్తూ ప్రజా పోరాటాలు దృతం చేస్తూ ప్రజల మౌలిక సదుపాయాల కోసం నూతన బొగ్గు గనులను పునరుద్ధరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అదేవిధంగా సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే భరించాలని తదితర అంశాలపై ఈ మహాసభలలో చర్చలు జరిపి అనేక తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి రోజు అనగా తేదీ 21 న సాయంత్రం భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగును అని ఈ బహిరంగ సభకు ప్రజలు కార్యకర్తలు, ప్రజా సంఘాలు,యూనియన్,విద్యార్థి యువజన మహిళా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నక్క వెంకటాస్వామి, కాదండి సాంబయ్య,మదాసు శంకర్ కొమురెల్లి మారపెల్లి రవి, మామిడి గోపీ,గాజుల మణెమ్మ, ఏనుగుల చిరంజీవి,కరుకురి రాయలింగు,మద్దెల శంకర్, తదితరులు పాల్గోన్నారు .

## భూ నిర్వాసితులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం



### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**అక్షరవిజేత, దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏకేబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూనిర్వాసితులకు పెండ్లిపాకల ఓపెన్ కెనాల్ భూ నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను లబ్ధిదారులకు అధికారులతో కలిసి పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ కే బి ఆర్ ప్రాజెక్టు, ఏ ఎం ఆర్ ఎస్ ఎల్ బి సి కెనాల్ ద్వారా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నుంచి మంజూరు అయిన నష్టపరిహారం చెక్కులను అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు గుడిపల్లి మండలంలోని చిలకమర్రి గ్రామానికి చెందిన రైతులు ఏ కే బి ఆర్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన 12మందికి గాను 68లక్షల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా పిఎ పల్లి మండలంలోని బాలాజీ నగర్ గ్రామానికి చెందిన రైతులు ఏ ఎమ్ ఆర్ ఎస్ ఎల్ బి సికెనాల్ ద్వారా భూములు కోల్పోయిన 45 మందికి గాను 11.6 కోట్ల రూపాయల విలువ గల నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే పిఏ పల్లి, గుడిపల్లి మండలం సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. రైతుల కళ్లల్లో ఆనందం చూసేందుకే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. భవిష్యత్ తరాలకు ఈ ప్రాజెక్టు మార్గదర్శకంగా నిలుస్తుందని వెల్లడించారు ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉందని,మీ ప్రతి కష్టాన్ని నా కష్టంగా భావించడం జరుగుతుందని,10 సంవత్సరాలు ఏ కె బి ఆర్ ప్రాజెక్టు, ఎస్ ఎల్ బి సి కెనాల్ భూనిర్వాసితుల గురించి పట్టించుకోని బిఆర్ఎస్ నాయకులు పని పట్టుకుని మాపైన బురద జల్లే ప్రయత్నం చేయడం జరుగుతుందని, ప్రజలు వాళ్ళ మాటలపై అప్రమత్తంగా ఉండాలని,నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానని, మీ ప్రతి కష్టం ముందు నేను నిలబడి ఉంటానని,ఎవరికి ఎటువంటి అవసరం ఉన్న నన్ను నేరుగా కలవవచ్చుని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. చిలకమర్రి,బాలాజీ నగర్ గ్రామానికి చెందిన 57 కుటుంబాలకు ప్రభుత్వం నుండి మంజూరు అయినా పరిహారం చెక్కులను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని,పరిహారం అందని వారు ఎటువంటి బాధ పడాల్సిన అవసరం లేదనీ మిగిలిన వారికి కూడా త్వరలోనే పరిహారం అదే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, ఆర్టిఓరమణా రెడ్డి, ఈ ఈ డివిజన్ -5 కేతావత్ నెహ్రూ నాయక్, ఏ కె బి ఆర్ డివిజన్ 4 డి ఈ నాగయ్య, రమేష్, ఏ ఈ లు, ప్రజా ప్రతినిధులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, భూ నిర్వాసితులకు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా ప్రగతి కొనసాగించాలి

- ముజమ్మిల్ ఖాన్
- ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు ప్రజలకు మన సంతోషాన్ని పంచాలి,
- వారిపై మన అసంతృప్తి ప్రదర్శించొద్దు బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్
- ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహణ





**అక్షర విజేత ఖమ్మం:**

రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాధను కొనసాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, స్నేహపూర్వక వాతావరణంలో అధికారులంతా మంచి బృందంగా ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా కలెక్టర్ చర్యలు తీసుకున్నారని అధికారులు వెల్లడించారు. అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారులు, పలువురు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో తమకు ఉన్న అనుభవాలను తెలియజేశారు. అందరి సహకారంతో జిల్లా అభివృద్ధిఈ సందర్భంగా బదిలీ పై పౌరసరఫరాల శాఖ సంచాలకులుగా వెళ్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ గా తన ప్రస్థానాన్ని ముజమ్మిల్ ఖాన్ వివరించారు. ఖమ్మం నేల చాలా పవిత్రమైందని, ఇక్కడ పని చేయడంలో చాలా సంతృప్తి లభిస్తుందని, వరదల సమయంలో ఇక్కడి అధికారులు, సిబ్బంది అద్భుతంగా పని చేశారని అన్నారు. ప్రజలకు నేరుగా క్షేత్రస్థాయిలో ఇంటారాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కరించేందుకు తనకు అవకాశం లభించిన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు. హుస్నాబాద్ లో సబ్ కలెక్టర్ గా మొదటిసారి విధులకు చేరిన కొత్తలో ఒక ముసలావిడ తన దగ్గర వచ్చి దరఖాస్తు ఇచ్చి సమస్య పరిష్కారం చేయాలని కోరిందని, తాను ఇటీవలే చేరానని తన పరిధిలో రాదని చెప్పినా కలెక్టర్ కాబట్టి పరిష్కరించాలని ఆ ముసలమ్మ అడిగినప్పుడు ప్రజలకు వ్యవస్థ పట్ల ఉన్న నమ్మకం మొదటిసారి గమనించానని అన్నారు. కలెక్టరేట్ వ్యవస్థ 250 సంవత్సరాల నుండి ఉందని, మనకు వ్యక్తిగతంగా ఎటువంటి గౌరవం, గుర్తింపు ఉండదని, వ్యవస్థకు ఆ గౌరవం లభిస్తుందని అన్నారు. మనం ఉన్నా లేకపోయినా వ్యవస్థ ప్రజల కోసం పని చేయాలని, వ్యక్తిగత కాంట్రిబ్యూషన్ ఒక్కటి రెండు శాతాలు మాత్రమే ఉంటాయని అన్నారు. మనం న్యాయం ప్రకారం విధులు నిర్వహిస్తే ప్రజల ముఖాలపై కనిపించే సంతోషం నుండి వచ్చే సంతృప్తి ఎక్కడా లభించిందని అన్నారు. శాంతి భద్రతలు సరిగా ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. వరదల సమయంలో కార్యాలయానికి పరిమితం కాకుండా పోలీస్ కమిషనర్ నేరుగా ప్రజలలో వెళ్లి పని చేశారని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం భారీ వరదల నేపథ్యంలో వరద సహాయక చర్యలు, సాధారణ పరిస్థితులను పునరావృతం చేయడం వంటి అంశాలలో ఉద్యోగులు సఫలీ కృతులయ్యారని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను విజయవంతంగా సకాలంలో పూర్తి చేయడం కారణంగా వరదల విపత్తుల నుంచి బయటపడ్డామని, భవిష్యత్తులో వరదలు వస్తే ఎలా ఎదుర్కోవాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నామని అన్నారు. మహిళలు అన్ని ప్రాంతాలు, మతాలు, కులాల వారిగా గత కొన్ని దశాబ్దాలుగా వివక్షకు గురయ్యారని, దానిని నివారించేందుకు మహిళలను బలోపేతం చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 50 శాతం జనాభాను విస్మరిస్తే అభివృద్ధి సాధ్యం కాదని, తన సొంత కుటుంబంలో కూడా మూడవా తరం అద్భుత స్థితిలో ఉందంటే కారణం ఒక మహిళ చదువుకోవడం మాత్రమేనని అన్నారు. దేశం చాలా మారిందని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు బాధ్యత, పారదర్శకత పెరిగిందని, ప్రజలు నిరంతరం గమనిస్తూ మన పని తీరు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. మనం ఆశించే మార్పు మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు. బాల సదనంలో పిల్లలను మన పిల్లలుగా భావించాలని అన్నారు. అసమానతలను తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి పునాది సంక్షేమ శాఖ ద్వారా వేసే అవకాశం ఉంటుందని, బాల సదనం, అంగన్ వాడి కేంద్రాలకు చేసే పని చాలా సంతృప్తి కలిగించిందని అన్నారు. మహిళా మార్ట్, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, వరద సహాయక చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన ఇలాంటి అనేక కార్యక్రమాలు విజయ వంతంగా ఖమ్మం జిల్లాలో అమలవు తున్నాయి అంటే దానికి కారణం ఇక్కడ చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు, సిబ్బంది ఉండటమేనని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయం నడవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు తన కుటుంబానికి సమయం కేటాయించాలని అన్నారు. మనకు ఒక పని ఉంటే అధికారులు ఏ విధంగా స్పందించాలని కోరుకుంటామో అదేవిధంగా మన కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మనం ప్రవర్తించాలని, ఈ అంశాన్ని ఉద్యోగులంతా గుర్తుంచుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ స్థాయిలో సేవలు అందించిన ఖమ్మం జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, 12 నెలల కాలంలో తనకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధి చెందేందుకు, జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పని చేసేందుకు అధికారులను ఎప్పటికప్పుడు మోటివేట్ చేసేందుకు పదవి విరమణ పొందుతున్న సిబ్బందిను సన్మానిస్తూ ప్రస్థానం కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనలో అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ వారికి ఏ అవసరాలు ఉన్నాయి, ప్రభుత్వం పరిధిలో వాటిని ఎలా నేరవేర్చాలి అనే కోణంలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించారని అన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో సజావుగా గత 11 నెలల సమయం గడిచిందని, మహిళల అభ్యున్నతి, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా శాఖపై కలెక్టర్ తనదైన ముద్ర వేశారని అన్నారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమయంలో జరిగిన కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన ఏవీ ను ప్రదర్శించారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి , జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



**ప్రవేట్ పాఠశాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఉపాధ్యాయుల విజయం.**
**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోడానికి చేరటం అనేది ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యుల గొప్ప విజయమని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అభినందించారు. బుధవారం వనపర్తి పట్టణములోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, వల్లభ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను జిల్లా కలెక్టర్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన వివరాలు, కొత్తగా పాఠశాలలో ప్రవేశం పొందిన వివరాలను ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు. గోపాల్ పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న భాస్కర్ నాయక్ తన కుమారుణ్ణి ప్రైవేట్ పాఠశాల నుండి తీసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రవేశం కల్పించారని అదేవిధంగా ఇతర ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు తమ పాఠశాలల్లో ప్రవేశం తీసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ తాము చదువులు చెప్పే ప్రభుత్వ పాఠశాలల పై నమ్మకం ఉంచి తన అబ్బాయిని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం కల్పించిన గోపాల్ పేట ఉపాధ్యాయుడు భాస్కర్ నాయక్ ను అభినందించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు మారే విధంగా నమ్మకాన్ని పెంచుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థులకు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విద్యను అందించి ప్రయోజకులను చేయాలని సూచించారు. అనంతరం జిల్లా గ్రంథాలయంలో జరుగుచున్న మౌలిక వసతుల మరమ్మతు పనులు, లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ తో కలిసి పరిశీలించారు. జిల్లా విద్యా శాఖ అధికారి మొహమ్మద్ అబ్దుల్ ఘని, సి.యం. ఒ యుగంధర్, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాసిపేట 1 గనిలో కార్మికుల తీవ్ర ఇబ్బందులు

## గని మేనేజర్ శంకరయ్యకు వినతి పత్రం అందజేత

అక్షర విజేత బెల్లంపల్లి

కాసిపేట1 గనిలో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం తీవ్రంగా ఇబ్బంది పెడుతుందని పని స్థలాలలో కార్మికులపై ఒత్తిడి పెంచుతుందని కార్మికులు ఇబ్బంది పడుతూ బుధవారం రోజున గని మేనేజర్ భూ శంకరయ్యకు వినతి పత్రం అందజేశారు

ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కార్మికులకు పూర్తిగా స్వేచ్ఛ లేకుండాపోతుందని అండర్ గ్రౌండ్ లో పనిచేసిన కార్మికులకు రక్షణ కరువైపోయిందని

అండర్ గ్రౌండ్ లో పనిచేసే కార్మికులకు గాలి సరిగా రావటం లేదని దాని తో కార్మికులు ఊపిరి తీసుకోడానికి ఇబ్బంది పడుతున్నారని ఆవేదనను వ్యక్తం చేసారు.. ట్రావెలింగ్ రోడ్లు సరిగా లేవు వాటిని యాజమాన్యం పట్టించుకోవడంలేదని పనిచేసే వారికి ఇన్ ఫేసులకి దగ్గరగా తగిన సామాను అందుబాటులో ఉండడం లేదని లైన్మెన్లు గాని సపోర్ట్ మాన్ గాని సామాను అందుబాటులో లేక దూరం ఉండడం వల్ల కార్మికులకు అవస్థకు గురవడం జరుగుతుంది అని కోల్ కట్టర్లకు సర్ఫేస్ నుండి మొదలుపెడితే మ్యాగ్జిన్ కు వెళ్లి మందు డబ్బా తీసుకువచ్చే క్రమంలో దానికి లాక్ సిస్టం లేకపోవడం

ఫేస్ లో ఉల్లు కోసే రాడు నాణ్యత లేకపోవడం, బిట్ల నాణ్యత లేకపోవడం, బిట్లు సరిగా పట్టకపోవడం, ఇబ్బందికరంగా మారింది ఇంకా కాసిపేట 1 ఏ మైన్ గురించి అయితే చెప్పనవసరం లేదు. ట్రావెలింగ్ నడక దూరంగా ఉండడం మరియు ఆ ట్రావెలింగ్ రోడ్డు గుంతలు గుంతలు గా ఉండడం గాలి మాత్రం నామమాత్రంగా ఉండడం, ఫేసులో కార్మికులకు అసలు గాలి అందకపోవడం. కోల్ కట్టర్లు ఉల్లు కోసే సమయంలో ఫేస్ లో నుండి నీళ్లు కూడా తొలగించకుండా బురదను కూడా తొలగించకుండా అదే నీళ్లలో బురదలో కట్టర్లతో పని చేయించడం, పనికి తగిన పనిముట్లు లేకపోవడం కార్మికుడు అలసిపోయి నీళ్లు తాగుదామని వెళితే పంపు అందుబాటులో ఉండకపోవడం పంపు ఉన్న కానీ అందులో నీరు రాకపోవడం వర్కింగ్ పేస్ లలో గాలి సరిగా లేక అండర్ గ్రౌండ్ లో చెమటలతో తడిసిపోతున్న కూడా యజమాన్యం లెక్కచేయడం లేదు.. నడక దూరం ఉన్నా కూడా నడిచి నడిచి కాళ్ళు అరిగిపోతున్నాయి, కాళ్ళ కీల్లు అరిగిపోయి అవస్థకు గురి అవుతున్నారు. మోకాళ్ళ నొప్పులు వస్తున్నాయి అండర్ గ్రౌండ్ లో అలసిపోయి వచ్చిన కార్మికులు రెస్టు తీసుకుందామంటే రెస్ట్ హాల్ కూడా లేకపోవడం చాలా ఇబ్బందికరంగా మారింది. ఈ వర్షాకాలం సమయంలో ఎక్కడో ఒక దగ్గర కూర్చుందాం అని వెళ్తే విషపూరితమైన పాములు, విషపూరితమైన తేళ్లు తిరగడం జరుగుతుంది. కార్మికులు రెస్టు తీసుకునే విధంగా వెంటనే రెస్ట్ హాల్ నిర్వహించాలి ఫేస్ లో పనిచేస్తున్నప్పుడు కోల్ కట్టర్ కార్మికులు ఫేస్ లో నీళ్లు బురద ఉంది అని తీపిస్తే ఉలు కోస్తామని అధికారులకు చెప్తే వాళ్ళు పట్టించుకోకుండా మేము చెప్పినట్లు పనిచేయాలి లేదంటే సస్పెండ్ చేస్తాం, చార్జి షీట్ ఇస్తాం అని బెదిరించడం జరుగుతుంది. ఏదైనా సమస్య ఉంది అని చెప్పుకుందామని అధికారులకు చెప్తే వాళ్లు చెప్పినట్లు చేయాలి అని కార్మికులను బెదిరించి పనులు చేపించడం జరుగుతుంది. కార్మికులను ఇలా వేధించడం ఎంతవరకు వాస్తవం ఇలాంటి సంస్కృతిని వెంటనే నిషేధించాలి ఇలా చెప్పుకుంటూ పోతే కాసిపేట 1 గనిలో చీమల పుట్ట లాగా ఎన్నో సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుంది పట్టించుకునే నాధుడే లేకుండా పోయింది. ఇన్ని సమస్యలు ఉన్నా కూడా కార్మికులు ప్రొడక్షన్ రావాలి, బొగ్గు తీసే క్రమంలో ఎలాంటి ఆటంకాలు రాకూడదని వారి యొక్క చెమట చుక్కలని ధారపోస్తూ పనిచేస్తున్న కాసిపేట 1 గాని యాజమాన్యం కార్మికులని లెక్కచేయడం లేదు, కనికరం లేకుండా జాలి, దయ అనేది లేకుండా ఇబ్బంది పెట్టడం జరుగుతుంది యాజమాన్యం వెంటనే ఈ సమస్యల పైన దృష్టి పెట్టి అలాగే ఇంకా ఎన్నో సమస్యలు ఉన్నాయి వాటిపైన తక్షణమే చర్యలు తీసుకొని కార్మికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని కార్మికులు మేనేజర్ కు వినతి పత్రం అందజేసి సమస్యలను వెంటనే తీర్చాలని కోరుకున్నారు.



# స్థానిక ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కోడానికి బిఆర్ఎస్ సిద్ధం

**కాంగ్రెస్ కు చరమగీతం పాడేందుకు**
**స్థానిక సంస్థలే వేదిక కానున్నాయి**
**ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం అరెస్టులు చేయడం మానుకోవాలి**
**రైతులకు రైతు భరోసా ఎన్నికల స్టంట్ లో భాగమే**
**బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని కాంగ్రెస్ కి చరమగీతం పాడేందుకు స్థానిక సంస్థల ఎన్నికలు వేదిక కానున్నాయని బి ఆర్ ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలు కావాలని మొదటి నుంచి బిఆర్ ఎస్ కోరుతుందని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అనేక ఎన్నికల్లో బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని రాజ్యాంగపరంగా కాకుండా పార్టీపరంగా బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామనే తప్పుడు మాటలు మానుకోవాలి అన్నారు. గతంలో జరిగిన కులగణనలో కూడా బీసీల జనాభాను తగ్గించి 56% గా చూపించి బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాలేశ్వరం విషయానికి వస్తే కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, ఈటెల రాజేందర్ ల వివరణలను తీసుకున్న గోష్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని మీనట్స్ ఇవ్వాలని అడగగా నేటి వరకు ఇవ్వకుండా దాట వేస్తుందన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు మంత్రివర్గ ఆమోదంతో ప్రణాళిక బద్ధంగా ఇంజనీర్ల సూచన మేరకు కట్టడం జరిగిందని కెసిఆర్ పై, బిఆర్ఎస్ పార్టీపై కోపంతో కూలిన పిల్లర్ ను వంకగా చూపి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును మూలకు పెట్టిందన్నారు. కేటీఆర్ ఈ కార్ రేస్ నిర్వహణ మంత్రివర్గ ఆమోదంతో జరిగిందని చెల్లింపులు కూడా సక్రమంగా జరిగాయని స్పష్టత ఇచ్చాడన్నారు. కాంగ్రెస్ హామీలపై ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై 16 మాసాల్లో 15 కేసులు పెట్టి ప్రజలను రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరు ప్రశ్నించవద్దని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలతో కలసి బెదిరింపులకు పాల్పడడం మానుకోవాలన్నారు. రైతంగానికి యాసంగి రైతు భరోసాను ఇవ్వకుండానే వానాకాలం రైతు భరోసాను ఎన్నికల స్టంట్ లో భాగంగా ఇస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా గ్రామాల్లో కెసిఆర్ చేసిన ప్రతి కార్యక్రమాన్ని కనుమరుగు చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కనీసం కాలువలు తీసేందుకు బ్లీచింగ్ వేసేందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. రాష్ట్రంలో బీసీలకు మంత్రి పదవులు కార్పొరేషన్ చైర్మన్లు ఇవ్వలేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల చేతుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ బిక్ష కాదని బీసీల హక్కు అని రాజ్యాంగంలో బీసీల రిజర్వేషన్ పెంచుతూ చట్టం చేయాలన్నారు. కెసిఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదవులు అనుభవిస్తున్న మీరు కెసిఆర్ పై కేసు పెట్టే అంత పెద్ద వాళ్ళ అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి మంత్రులపై చేస్తున్న ఆరోపణలను, పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. రైతు భరోసా ఎన్నికల స్టంట్ లో భాగమేనని రైతులకు కేసిఆర్ ఇచ్చిన ఐదు లక్షల రైతు బీమాకు ఎగనామం పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్ తదితరులు ఉన్నారు.

# ఓల్డ్ బోయిన్పల్లిలో సెలూన్ గ్రాండ్ ఓపెనింగ్



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ మెయిన్ రోడ్‌లోని రిలయన్స్ మెడికల్ షాప్ ఎదురుగా అలీ కాంప్లెక్స్లో స్టార్ మెన్స్ స్పా అండ్ హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు సి.హెచ్ నరసింహ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, నాయిబ్రహ్మ అధ్యక్షుడు యాదగిరి, మోహన్, నరసింహ మరియు సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హయంలో అంతో అభివృద్ధి



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

వికసిత్ భారత్ అమృత్ కాల్ సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి ప్రతిరూపం ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల ప్రభుత్వ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీనివాస్ నగర్ కాలనీ పార్క్ లో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమం లో కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్, అంబాల రాజేశ్వర్,డివిజన్ ప్రెసిడెంట్ ఈవి.నరేష్, హన్మంతు ముదిరాజ్, రాజు సాగర్, యాదవ్, శారద, నాగవేణి, దేవేందర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యతిరేకం ఆపరేషన్ కగార్

**ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలి.**
**ఏ ఐ వై ఎఫ్ నిరసన.**




అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

ఆపరేషన్ కగారి పేరుతో మావోయిస్టులు గిరిజనులను పిట్టల్లా కాల్చి చంపడం రాజ్యాంగ వ్యతిరేకమని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ అన్నారు. బుధవారం కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులు ధరించి నిరసన తెలిపారు. మాట్లాడుతూ.ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. అడవుల్లో యురేనియం బాక్సైట్ వంటి విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయని మావోయిస్టులను చంపి తరిమేసి కార్పొరేట్లకు కట్టబెట్టటమే ఆపరేషన్ అక్కగారు ఉద్దేశం అన్నారు. పౌరులను కలిసి చంపే హక్కు రాజ్యాంగంలో ఎవరికి కల్పించలేదన్నారు. అడ ఈనెల 23న ఆపరేషన్ కగార్ ఆపాలని హైదరాబాద్ రాజ్ భవన్ ముట్టడి ఉందని పెద్ద సంఖ్యలో పాల్గొనాలి అన్నారు. మావోయిస్టులు గిరిజనులను కాల్చి చంపి పచ్చని అడవుల్లో రక్తపు వేరులు పారిస్తున్నారని, కేంద్రానికి ఈ హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. దేశ పౌరుల డబ్బులు ఖర్చు పెట్టి దేశ పౌరులైన మావోయిస్టులు గిరిజనులను కాల్చి చంపటం దారుణం అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటిసి నాయకులు గోపాలకృష్ణ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి ఎత్తం విష్ణు నాయకులు రామకృష్ణ చందు రాజేష్ పల్లవి పాల్గొనడం జరిగింది.

# రాయికల్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక





అక్షరవిజేత, రాయికల్:

రాయికల్ లయన్స్ క్లబ్ 2025-26 సంవత్సరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా యువ న్యాయవాది కొత్తపెల్లి రంజిత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా బొడగం అంజిరెడ్డి, కోశాధికారిగా బెక్కం తిరుపతి లు ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు బత్తిని భూమయ్య, రమేష్ లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,క్లబ్ సభ్యులు కాటిపెల్లి రాంరెడ్డి,గంప ఆనందం,దాసరి గంగాధర్,ఎద్దండి దివాకర్,కొమ్ముల ఆది రెడ్డి,కొయ్యేడి మహిపాల్ రెడ్డి,వాసం ప్రసాద్,రాంప్రసాద్,వెంకట్ రెడ్డి,నవీన్,శ్రీనివాస్, శివప్రసాద్,సుదవేణి మురళి,గంట్యాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ప్ కిడ్స్ ఫ్రీజోన్ స్కూల్' ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి




అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నంది హిల్స్లో షార్ప్ కిడ్స్ ఫ్రీజోన్ స్కూల్ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది వేయాలన్న సంకల్పంతో ఈ స్కూల్‌ను ఆధునిక పద్ధతుల్లో ప్రారంభించడం హర్షనీయమని ఆమె పేర్కొన్నారు. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ఇలాంటి పాఠశాలలు ఓ సానుకూల మార్పుకు దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంస్థ నిర్వాహకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మహేశ్వరం మండల రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండల రైతుల కోసం బీఆర్ఎస్ పార్టీ తరుపున మేము విన్నమించేది హెచ్చరించేది ఏమనగా మా మహేశ్వరం మండలం లోని రైతుబందుకు అర్హలైన రైతుల మొత్తం 13,470 మంది గాను వ్యవసాయ యోగ్యమైన భూమి 19,817 ఎకరాల భూమి కలదు. గత ప్రభూత్వం ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా అంటే ఖరీప్, పంటలకు గాను క్రమం తప్పకుండా ఎకరానికి రూ 5,000/- చొప్పున రైతుల ఖాతాలో జమచేయడం జరిగింది. కాని ఈ ప్రభత్వం వచ్చిన రెండు సంవత్సరాల నుండి ఏ ఒక్క రైతుకు రైతుబందు ఇచ్చిన పాపాన పోలేదు. ఎలాంటి ఆంక్షలు లేకుండ మొత్తం రైతులకు రైతుబందు ఇస్తానని ప్రగల్బాలు పలికి మా యొక్క మహేశ్వరం మండలాన్ని మినహాయిస్తూ పథకాన్ని కొనసాగిస్తామని చెప్పడం హస్యాస్పందంగా ఉంది..

ఈ పభూత్వం రైతు వ్యతిరేక విదానాలను కొనసాగిస్తే రెతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికార పార్టీ నాయకులను, కార్యకర్తలను అధికారులను గ్రామాలలో తిరుగనివ్వబోమని హెచ్చరిస్తూ,మహేశ్వరం మండలం లోని మొత్తం 13.470 మంది రైతుల ఖాతాలకుగాను,19,817 ఎకరాలకు రైతుబందు వేసేవరకు యావత్ మహేశ్వరం మండల రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ఉంటామని ఒకవేళ మీరు ఇలాంటి రైతు వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగిస్తే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభూత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ పథకం ద్వారా కేవలం మహేశ్వరం మండల రైతులకు వందల కోట్ల రూపాయలు బకాయి పడ్డారు. ఈ రోజున రైతుల పక్షాన పోరాటం కొనసాగిస్తూ ఈ రోజు మొదలుకొని రెండు రోజలలలో రైతుబందు మొత్తాన్ని రైతుల ఖాతాలో వేయని మెడల వ్యవసాయ కార్యాలయాన్ని తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మహేశ్వరం రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము.కార్యక్రమంలో పి.ఏ.సి.ఎస్ వైస్ చైర్మన్ దేవరపల్లి.వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్.రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల.చెంద్రయ్య ముదిరాజ్, పోతర్ల,అంబయ్య, స్వర్ణగంటి.ఆనందం, మునగపాటి. నవీన్, కొత్తపల్లి.దేవరం, దేవుల నాయక్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఆదిల్ అలీ, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని.ప్రభాకర్, మాజీ సర్పంచులు కొర్పోల్ ప్రభాకర్ రెడ్డి, బండారి.పాండు, సిల్వా రెడ్డి, మాజీ ఎంపీటీసీలు రాయప్ప, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, గ్రామ శాఖ అధ్యక్షులు దుడ్డు.కృష్ణ యాదవ్, శివ, బొల్లు శ్రీశైలం, వంగూరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామంచ లో రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్



అక్షర విజేత:చిగురుమామిడి:

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో తాహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సదస్సు ను అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్,ఆర్డీఓ మహేశ్వర్ లు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు భూ సమస్యలు ఉన్న రైతులతో మాట్లాడారు.దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను రెండు నెలల్లో విచారణ చేసి పరిష్కరించే దిశగా రెవిన్యూ అధికారులు నిరంతరం పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు రైతుల నుంచి అనుహ్య స్పందన లభిస్తుందని తహసీల్దార్ అడిషనల్ కలెక్టర్ కు వివరించారు.రామంచ గ్రామంలో 154 దరఖాస్తులను రైతుల నుండి స్వీకరించినట్లు తెలిపారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి, రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,ఆర్ఐలు అరుణ్,తార,రైతులు వంటకాల సంపత్ రెడ్డి, కొండం మహిపాల్ రెడ్డి,దొబ్బల బాబు,దొబ్బల బిక్షపతి,కాత తిరుపతి, వరుగుల ఐలయ్య,కూన రాజమౌళి,సిద్దెంకి అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య



అక్షర విజేత, యాదాద్రి:

యాదగిరిగుట్ట మండలం తాళ్ళగూడెం గ్రామ పరిధిలో కోమ్మగాని చంద్రయ్య రంగమ్మ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో యాదగిరిగుట్ట మాజీ ఎం పి పి చీర శ్రీశైలం మాట్లాడుతు పది ఏండ్లు అదిధికారం ఉండి కె సి ఆ ర్ ఏ గ్రామానికి ఒక ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కు దన్యవాదములు తెలియజేశారు గ్రామ సెక్రటరీ స్వాతి మాజీ సర్పంచ్ ఈదులకంటి బాస్కర్ కసావు క్రీష్ణా సుధగాని లక్ష్మణ్ బాల్ చందర్ అయిలయ్య రాములు పిట్టల సంజీవులు ఈదులకంటి మధు కోటగిరి స్వామి గౌడ్ తదితులు పాల్గొన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుకు 40 కిలోమీటర్లు పరిధిలో వ్యవసాయ భూములు లేవా

ఆరు మండలాల్లో కానరాని రైతు భరోసా
రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్

అక్షర విజేత మహేశ్వరం



మహేశ్వరం మండల్ ఆరు మండలాల్లో ఇంకా పడని రైతు బంధు కారణమేంటని అని ఏఈఓ ,ని అడగ ఔటర్ రింగ్ రోడ్డు కి నలభై కిలోమీటర్ల పరిధిలో రైతు భరోసా సంబంధించిన ఆదేశాలు రాలేవని సమాధానం ఇవ్వడం జరిగింది రైతు పంట పొలాలు చదును చేసుకుని విత్తనాలు నాటడానికి వరి నాటడానికి సిద్ధంగా ఉన్నటువంటి రైతులకు పెట్టుబడిగా రైతు భరోసా వస్తుందని ఆశ పెట్టుకున్నటువంటి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆశలను నీరు కార్చాయి కావున దీనికి సంబంధించినటువంటి శాఖ అధికారులు అలాగే కాంగ్రెస్ పార్టీ వెంబడే స్పందించాలని చెప్పి ఈ యొక్క ఏడు మండలాలకు సంబంధించినటువంటి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని చెప్పి భారతీయ జనతా యువమోర్చా తరఫున డిమాండ్ చేస్తున్నాం లేనియెడల రైతులందరినీ చైతన్యం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెప్పి హెచ్చరిస్తున్నాం ఇట్లు మీ యువమోర్చా మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్,

## కన్న తండ్రి నె కడతేర్చిన కసాయి కొడుకు

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లో దారుణం
ఆస్తి కోసం కన్న తండ్రిని చంపిన కొడు



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధి పులుమామిడి గ్రామంలో దారుణం తండ్రిని దారుణంగా హత్య చేసిన కొడుకు శేఖర్, అదుపులో నిందితుడు.తనకు ఉన్న అరా ఎకరా పొలాన్ని అమ్మేస్తామని కొంతకాలంగా తండ్రి ,జంగయ్యను కొడుకు శేఖర్ అడిగేవాడు ,తండ్రి పొలం అమ్మేందుకు అంగీకరించకపోవడంతో అర్ధరాత్రి తలపై రాయితో కొట్టి దారుణ హత్య చేశాడు శేఖర్ పోలీసుల అదుపులో కొడుకు శేఖర్, సంఘటన స్థలానికి చేరుకున్న కందుకూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## గోమారం లో మండల స్థాయి క్రీడా పాఠశాల విద్యార్థులఎంపికలు!

ఎంఈఓ బుచ్చా నాయక్!!



అక్షర విజేత, శివంపేట.



శివంపేట మండల కేంద్రంలోని గోమారం లోని ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలోక్రీడా పాఠశాలలకు 4 వ తరగతి చదువుతున్న మండలంలోని విద్యార్థులకు దేహ దారుద్య పరిక్షలు నిర్వహి 20 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఈ నెల 23 నుండి 26వ తేది వరకు ' జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుంది. అని ఎంఈఓ బుచ్చన్ నాయక్ అన్నారు ఈ ఎంపిక కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పలు ప్రాథమిక పాఠశాలల నుండి పాల్గోన్నారు. స్థానిక మండల విద్యాధికారి బుచ్చా నాయక్ సమక్షంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోమారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మండలంలోని పిబిలు కిషోర్ కుమార్ లతీఫా, శ్రీధర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయు సురేష్, సాల్మానా రాజ్, రాం చంద్రరెడ్డి, నర్సగౌడ్, యాదవ రెడ్డి, మంజుల శేఖర్ మరియు సి ఆర్ పి లు తదితరులు పాల్గోన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఎంపికైన విద్యార్థులు



అక్షర విజేత, గణపురం:

గణపురం మండలం తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న మండల స్థాయి ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలోనిర్వహించినట్లు మండల విద్యాధికారి ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. మండలం లోని వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికైన విద్యార్థులు ఈ నెల 23న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పోటీలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కోసరి సరిత, సాంబరాజు, గఫూర్, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పుడు పొరపాటు జరిగిందిఇప్పుడు పొరపాటు చేస్తే దేవుడు కూడా జనాలను కాపాడలేడు





**అక్షర విజేత పెబ్బేర్**

పెబ్బేరు ఉమ్మడి మండలం లోతప్పు తెలుసుకొని, లెంపలు వేసుకొని పని చేస్తే అంటే రానిద్దాంప్రజలకు ఎంతో చేశాం.వాళ్ళే అవతలికి ఓటు వేశాం. మరి వాళ్ళని వదిలేద్దామా.కష్టం చేసిన వాళ్లకు కచ్చితంగా ఫలితం దక్కుతుంది. ఇన్ని దినాలు వేయని రైతు బందు ఎందుకు వేస్తున్నాడో ఆలోచించండి .మగాడి లాగా 15,000 రైతు బందు వేస్తా అన్నాడు,ఎటు పోయింది.ప్రభుత్వ సంక్షేమ పథకాల డొల్లతనం ప్రజలకు వివరించాలి. నమ్మకద్రోహులకు పార్టీలో స్థానం లేదు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలిఉమ్మడి పెబ్బేరు మండలం ముఖ్యనాయకులకు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దిశా నిర్దశ నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో పెబ్బేరు,శ్రీరంగాపూర్ మండలాల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని,కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత విధానాల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు వివరించాలని శ్రేణులను ఆదేశించా రుస్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాత్మక విధానాలను వివరించారు.గ్రామ,గ్రామ నాయకులను పలకరిస్తూ ప్రస్తుత పరిస్థితుల అడిగి తెలుసుకొని అనుసరించాల్సిన వ్యూహాలను వివరించారు. గ్రామాల నాయకులను,కార్యకర్తలను ఎన్నికల కోసం కార్యోన్ముఖులను చేయాలని ఆదేశించారు.ఐకమత్యంగా ఉండి పార్టీ విజయానికి కృషిచేయాలని అన్నారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల అధ్యక్షులు వనం.రాములు, వెంకటస్వామి, కర్రెస్వామి,సత్య రెడ్డి రంగాపురం.కృష్ణారెడ్డి వడ్డే ఈశ్వర్ ,పెద్దింటి. వెంకటేష్,దిలీప్ రెడ్డి,జగన్నాథం నాయుడు,పృథ్వీరాజ్ ,రాజఖర్, ఎల్లారెడ్డి,యాపర్ల. ఆనంద్,గోవిందు నాయుడు,సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, గోవింద్ నాయుడు పరమేశ్ నాయి, చిట్యాల.రాము మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి లో బడిబాట కార్యక్రమం నిర్వహించిన సిడిపిఓ శాంతి శ్రీ




**అక్షర విజేత మహేశ్వరం**

ఐసిడిఎస్ ప్రాజెక్టు మహేశ్వరం సీడీపీఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో మీర?ఐపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగన్వాడి కేంద్రం లో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించటం జరిగింది.దీని లో భాగంగా 2025 -26 విద్యా సంవత్సరానికి గాను అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను ఆహ్వానించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీడీపీఓ శాంతి శ్రీ, డ గురించి వివరిస్తూ దోమలు ఈగల్ లేకుండా చూసుకోవాలి పరిసరాల శుభ్రంగా ఊండాలి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి విద్యార్థులును ప్రాథమిక చేరిపించటం జరిగింది సర్టిఫికెట్ ఈవటము జరిగింది పూర్వ ప్రాథమిక విద్యా వలన పిల్లలలో కలిగే వివిధ రకాల అభివృద్ధిలను మరియు ప్రైవేట్ స్కూల్ లకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున విద్యాబోధన విధానం, ప్రీస్కూల్ టైమ్ టేబుల్, సిలబస్,కార్నర్స్, అసెస్మెంట్ కార్డ్స్ , ప్రీస్కూల్ కిట్ గురించి చెప్పటం జరిగింది .ప్రీస్కూల్ ద్వారా పిల్లల్లో శారీరక , మేధో, మానసిక, భాష మరియు పూర్వ లిఖిత, పూర్వ పఠన అభివృద్ధిల గురించి చెప్పడం జరిగింది. మూడు సంవత్సరాలు నిండిన బాల బాలికలను అమ్మ బాట అంగన్వాడీ బాట కేంద్రమునకు పంపించాలని కోరటం జరిగింది. అక్షరాభ్యం కార్యక్రమం నిర్వహించటం జరిగింది. అలాగే అంగన్వాడీ కేంద్రంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయడం జరిగింది .కిచెన్ గార్డెన్ లో ఆకుకూరలు కూరగాయ మొక్కలు నాటడం జరిగింది . ఈ కార్యక్రమానికి సీడీపీఓ శాంతి శ్రీ, అంగన్వాడి సూపర్వైజర్ సబిత, ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు పాల్గొనరు,

# పాఠశాలలో అక్షర అభ్యాసం,సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం





**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండలంలోని దాచారం గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో అక్షర అభ్యాసం,సీసీ టీవీ కెమెరాలు గ్రామస్తులు, ఉపాధ్యాయుల సహకారంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఇల్లంతకుంట మండల ఎస్సై సిరిసిల్ల అశోక్ ప్రారంభించి పాఠశాల, గ్రామ రక్షణకై నిఘా వ్యవస్థను పటిష్టం చేయడం కోసం సీసీటీవీ సర్వే లైన్స్ ఏర్పాటు చేసినట్లు,అదే విధంగా విద్యాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు ప్రతి విద్యార్థి చరవాణిని వదిలి విద్య వైపు దృష్టి పెడుతూ సాంకేతికాన్ని అవసరానికి మించి ఉపయోగించకూడదు అని విద్యార్థి పుస్తకంతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారని తెలియజేసి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలో పదవ తరగతి మొదటి స్థానం 570 మార్కుల ఉత్తీర్ణత సాధించిన గొడుగు భావన కు ఎస్సై చేతుల మీదుగా చిరు సన్మానం బహుకరిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల గౌడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,గ్రామ పంచాయతీ సెక్రటరీ బాలరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల నర్సింహం,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు చంద్రశేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ చెప్పాల గంగాధర్,మాజీ ఎంపీటీసీ బర్ల తిరుపతి,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

సూర్యాపేట పట్టణంలోని తాళ్ల గడ్డ కు చెందిన రాపర్తి మల్సూర్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. దీంతో వారి కుమారుడైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, రాపర్తి రమేష్ గౌడ్ లను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పరామర్శించారు. అలాగే ఇటీవల కక్కిరేణి శివకుమార్ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాపర్తి మల్సూర్ గౌడ్ చనిపోవడం బాధాకరమన్నారు. అలాగే యువకుడిగా ఉన్న కక్కిరేణి శివకుమార్ చిన్నతనంలో చనిపోవడం బాధాకరమని అన్నారు. వీరి ఇద్దరి మరణం ఆ కుటుంబ సభ్యులను శోకసముద్రంలో నెట్టి వేసింది అన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు.ఆమె వెంట సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పాల్గొన్నారు.

## బీఆర్‌యస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి



**అక్షర విజేత పెబ్బేర్**

పెబ్బేర్ పట్టణం 10 వ వార్డు కు చెందిన గోనెల రఘు తండ్రి గోనెల రాములుకి బైపాస్ సర్జరీ చేయించారు ఇట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డివారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని మనో ధైర్యం కల్పించారు. మాజీ మంత్రి వెంట టౌన్ పార్టీ అధ్యక్షుడు దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేరు మాజీ వైస్ చైర్మన్ కర్రే స్వామి , మాజీ జెడ్పీటీసీ వెంకటేష్, కౌన్సిలర్స్ చిన్న ఎల్లా రెడ్డి,గుడిసె వేణు , సహదేవుడు, సాయి రెడ్డి,సాప్పురి బీచుపల్లి,గోవిందు, వేణు,మన్యం, నరేష్,శాంతన్న, శంకర్ నాయుడు గోవర్ధన్ రెడ్డి ఎల్లయ్య,అఖిల్, గణేష్,వెంకటేష్,బీ అర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులపై చర్చిస్తూ ఇందూర్ నగరం అభివృద్ధిపైన ప్రత్యేక ద్రుష్టి సరించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేసారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులను కాల్చిచంపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలి

**శాంతి చర్చలు జరిపి ఆపరేషన్ కంగారును నిలిపివేయండిలి**



**అక్షర విజేత నేలకొండపల్లి**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ మావోయిస్టులను కాల్చి చంపే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... ఆపరేషన్ కగార్ పేరుతో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు మావోయిస్టులను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నారని ఆరోపించారు. మావోయిస్టును అంతం చేయడం కాదు, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మావోయిస్టులు కేంద్రంతో చర్చలు జరుపుతాం, శాంతియుతంగా సమస్యను పరిష్కరిద్దాం, ఆయుధాల విషయాన్నీ కూడా చర్చిద్దాం అంటూ కేంద్రా ప్రభుత్వానికి లేఖలు రాశారని గుర్తు చేశారు. ఒకవైపు విప్లవ పార్టీ చర్చలకు సిద్ధమని కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మాత్రం తుపాకితోనే పరిష్కరిస్తామనడం హేయమైన చర్య అని అన్నారు. ఇది మావోయిస్టుల సమస్య కాదని ఆదివాసులందరిది అని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం ఆదివాసులకు అండగా నిలబడుతున్న మావోయిస్టులను నిర్మూలించడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. అడవుల్లోని ఖనిజ సంపదను వనరులను కార్పోరేట్లకు దోచి పెట్టే ఆపరేషన్ కగారును ఆపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కౌన్సిల్ సభ్యులు పాలపాటి అశోక్, కాశ బోయిన అయోధ్య, చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిలో దరఖాస్తుల వెల్లువ..

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**



గురువారం పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును తాసిల్దారు శ్రీనివాస్ పర్యవేక్షించారు.. అనంతరం మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూ భారతి కి దరఖాస్తులు 112 రాగా అందులో పెద్ద శంకరంపేట నుంచి 34 దరఖాస్తులు తిరుమలాపురం గ్రామం నుండి 78 దరఖాస్తులు వచ్చాయని రైతులు తీసుకువచ్చిన దరఖాస్తులను స్వీకరించి వారికి రసీదులు అందజేశామన్నారు.. భూ భారతిలో వచ్చిన దరఖాస్తులను అన్నిటినీ పరిశీలించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో మొదలైన మరమ్మత్తు పనులు

**అక్షర విజేత, కాప్రా:**



మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా ఓల్డ్ విలేజ్ లోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగనానికి ఎదురుగా గతకొంత కాలంగా వెలగకుండా రిపేరులో ఉన్న హైమాస్ట్ లైట్లను శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం ధర్మకర్తల మండలిసభ్యులురిపేరు చేయించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ,శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులుపడమటిమల్లారెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్,జిసత్యనారాయణ , డివిజన్ కాంగ్రెస్ నాయకులు పీ సంతోష్ చారి , జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ ఇంచార్జి రాకేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారు హుండీ ఆదాయం



అక్షర విజేత ద్వారకాతిరుమల

ఏలూరు జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము.ది. 18.06.2025న ఆలయ ప్రమోద కళ్యాణమండపం నందు అత్యంత కట్టుదిట్టమైన సెక్యూరిటీ సిబ్బందితో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించి హుండీ లెక్కింపుకు హాజరు పరిచారు స్వామి వారి దేవస్థానమునందు హుండీలు తెరచిలెక్కించగ( 28రోజులకు) భారీ ఆదాయం సమకూరింది నగదు:- రూ.3,68,88,156/-.బంగారం:000-317గ్రాములువెండి: కేజీల 007-877-000.గ్రాములుపాతనోట్లు మరియుపలు విదేశీ కరెన్సీ నోట్లు వచ్చిన్నవి. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి సమక్షంలో ఆలయ సంబంధితఅధికారులు సిబ్బంది హుండీ లెక్కింపు లో పాల్గొన్నారు.

## పోరాట ఫలితమే సహాయ పరికరాల దరఖాస్తూ గడువు పొడగింపు



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగానే

రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అందిస్తున్న సహాయ పరికరాల దరఖాస్తూ గడువును జూన్ 27 వరకు పొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం పట్ల ఎన్.పి.ఆర్.డి తెలంగాణ రాష్ట్ర కమిటీ హార్షం ప్రకటిస్తుంది.గతంలో జూన్ 18 వరకే గడువు ఉండడం వలన అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదురుకున్నారు. గడువు పెంచాలని టీవీసీసీ చైర్మన్, ప్రభుత్వ కార్యదర్శి, డైరెక్టర్ లకు వినతిపత్రలు ఇవ్వడం జరిగింది. జిల్లా స్థాయిలో కలెక్టర్ లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. జూన్ 17 నాడు వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం నిర్ణయం చేసింది. గడువు పొడగించేందుకు కృషి చేసిన టీవీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్య, వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి శైలజ లకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. పోరాటంలో పాల్గొన్న వికలాంగులకు ధన్యవాదములు తెలియచేస్తున్నాము అని ఎన్ పి ఆర్ డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశాన్నగారి భుజంగా రెడ్డి, ప్రధాన కార్యదర్శి జేర్కోని రాజు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనితీరు పరిశీలించిన ఎంపీడీవో శైలజ రెడ్డి



అక్షర విజేత మహేశ్వరం

మండల అభివృద్ధి అధికారి పి. శైలజ రెడ్డి,గ్రామ పంచాయతీ ని తనిఖీ చేయడం జరిగింది. ఘట్పల్లిపంచాయతీ యందు మంజురి అయిన ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ ఎన్ని మార్క్ ఔట్ అయ్యాయి .ఎన్ని బేస్మెంట్ పూర్తి అయినాయి అని ఘట్ పల్లి పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శిరీష,ని లాబ్ధిదారుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు .మరియు ఘట్పల్లిపంచాయతీ నర్సరీ తనఖి చేసి పాత్ వే ,శిఫ్టింగ్ గ్రేడింగ్ ,తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఇందులో మండల అభివృద్ది అధికారి పి. శైలజ రెడ్డి ,ఏపిఓ పరిమళ ,పంచాయతీ కార్యదర్శి శ్రీమతి శిరీష,పాల్గొన్నారు .

## పాపన్నపేటలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



అక్షరవిజేత, పాపన్నపేట

మండల కేంద్రమైన పాపన్నపేటలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, అధికారులు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇంటి లబ్ధిదారులు దోసని సువర్ణ లక్ష్మయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ హౌసింగ్ కమిటీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, లింగంపేట నరేందర్ గౌడ్, నిట్టూరి నిటలాక్షప్ప, ఎండి కలీం,దోసని సంగమేశ్వర్, పాపన్నపేట గ్రామపంచాయతీ ఈఓ నయీమ్ లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ఆకుల కృష్ణ, వంజరి అరవింద్, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరియు పోలీసులకు మధ్య వారధి అభయమిత్ర



అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:

ములుగు జిల్లా ఎస్పీ మరియు ఎటునాగారం ఏ ఎస్ పి ఉత్తర్వుల మేరకు వెంకటాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపురం గ్రామంలో నూగురు వెంకటాపురం సి.ఐ.బండారి కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వెంకటాపురం సిఐ. కుమారు మాట్లాడుతూ ప్రజల భద్రతకి రక్షణ కల్పించే చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించి తద్వార నేర రహిత సమాజాన్ని నిర్మించడం మరియు పోలీసులకు మరియు ప్రజల మధ్య సత్సంబంధాలు పెంపొందించేలా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అలాగేఇట్టి కార్యక్రమంలో భాగంగా కొన్ని సూచనలు ఇవ్వటం జరిగింది.నిషేధిత మాదకద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ, యువత డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అందుకు వారి తల్లిదండ్రులు దృష్టి సారించి పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలని తెలియజేయడం జరిగింది. డ్రగ్స్ ని అదుపు చేసే దృష్ట్యా ప్రతి గ్రామంలో ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, డ్రగ్స్ గురించిన సమాచారం తెలిపిన వారికి తగిన బహుమతి ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు.గ్రామస్తులు, రైతులు తమ పంట పొలాల రక్షణకై పొలాల చుట్టూ అక్రమంగా ఏర్పాటు చేసే కరెంట్ పెన్సింగ్ వలన ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని, అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దని, సైబర్ నేరాలకు గురైన బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల పరిరక్షణకై పిల్లలు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రుల నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. సామాజిక మాధ్యమాలలో కనిపించే లోన్ అప్లికేషన్ ద్వారా లోన్లు తీసుకోరాదని హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తుల కాల్స్ లిఫ్ట్ చేసి వ్యక్తిగత వివరాలను మరియు మీ బ్యాంకు ఖాతా వివరాలు చెప్పరాదని తెలియజేశారు.

ముఖ్యంగా జూదం మరియు క్రికెట్ బెట్టింగ్ లాంటి వాటికి బానిస కారాదని అవి ఆర్థికంగా కుటుంబాన్ని దెబ్బతీస్తాయని తెలియజేశారు. రైతులు నకిలీ విత్తనాల గురించి అవగాహన కలిగి ఉండాలని, లైసెన్స్ లేకుండా విత్తనాలను విక్రయించే వారి వద్ద కొనుగోలు చేయరాదని విత్తనాల కొనుగోలు మరియు వ్యవసాయ అభివృద్ధి కొరకు ఉపయోగించే పెస్టిసైడ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

రానున్నది వర్షాకాలమైనందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధిక వర్షపాతం నమోదయ్యే సమయంలో వారి యొక్క పరిస్థితులను పోలీసులకు తెలియజేస్తూ, రహదారులు వంతెనలు కల్వర్టులు ముంపు గురైనప్పుడు వాటిని ఎవరు సాహసించి దాటరాదని సూచించారు. ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు తమ తమ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీనివలన అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా దొంగతనాలు దోపిడీలు వంటి నేరాలను నిరోధించడం వీలవుతుందని వివరించారు. అదేవిధంగా రోడ్డు భద్రత అవగాహన కల్పించే దృష్ట్యా ద్విచక్ర వాహన దారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, వాహన పత్రాలు కలిగి ఉండాలని మైనర్లకు వాహనం ఇవ్వరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎస్.ఐ - కె. తిరుపతిరావు,మరియు శిక్షణ ఎస్.ఐ- ఎమ్. సాయి కృష్ణ, పోలీస్ సిబ్బంది మరియు వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసిన యాంటీ డ్రగ్ కమిటీలలో పనిచేస్తున్న సభ్యులు మరియు ఇతర ప్రజలు పాల్గొన్నారు.

## మనో సంకల్పంతో అంగవైకల్యాన్ని జయించాలి

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్







అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వికలాంగుల బడి బాట కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వికలాంగుల బడి బాట కార్యక్రమంతో అంగవైకల్యం ఉన్న విద్యార్థులలో, తల్లితండ్రులలో మనో శక్తి పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్నేహ సొసైటీ వారిని అభినందించారు. శరీరానికి ఉన్న అంగవైకల్యాన్ని మనో సంకల్పంతో జయించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగలన్నారు. విద్య ఒక్కటే విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దుతుందని వెల్లడించారు. విద్యతో పాటు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను సాధించిన సుధా చంద్రన్, లూయి బ్రెయిల్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు సదరం క్యాంపు ఏర్పాటు చేసి వారికి సర్టిఫికెట్ అందేల చూస్తానని దాని ద్వారా దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు, రాయితీల ప్రయోజనాలను పొందవచ్చు అని అన్నారు. ప్రభుత్వం నుండి, తన సొంత ట్రస్ట్ ద్వారా ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ చైర్మన్ సిద్దయ, ప్రిన్సిపల్ జోతి ,సీడీపీఓ సౌందర్య,స్నేహ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ వీరేషం,ల్ పీసీ చైర్మన్ బాబా గౌడ్ , వైస్ చైర్మన్ జీవన్ రావు, ఆర్ ఎం ఓ డాక్టర్ హుమేర బేగం,తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికి రైతు భరోసాను అందించాలి

ఔటర్ రింగురోడ్డుకు అనుకుని గ్రామాలలో
వ్యవసాయం సాగు చేసేవారు రైతులు కాదా...?.
బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్ రెడ్డి.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-



ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని రెవెన్యూ గ్రామాల రైతులకు ఏ ఒక్కరికి కూడ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేయడం లేదని బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఏనుగు భరత్ రెడ్డి అన్నారు. ఔటర్ రింగురోడ్డుకు అనుకుని గ్రామాలలో వ్యవసాయం సాగు చేసేవారు రైతులు కాదా అని ఆయన ప్రశ్నించారు. కష్టపడి వ్యవసాయం సాగు చేసే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి సీజన్ ప్రారంభంలోనే అడగక ముందే డబ్బులు అకౌంట్లో వేసి రైతులను ఆదుకుంది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయం సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేస్తామని ఇచ్చిన హామీని నేరవేర్చడం లేదని ఆయన మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పాఠశాలల్లో పరిశుభ్రత పై అవగాహన



అక్షర విజేత, మోర్తాడ్ :

మోర్తాడ్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పరిశుభ్రతపై స్కావెంజర్లకు మోర్తాల్లోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం శిక్షణ కార్యక్రమని నిర్వహించమని మండల విద్యాశాఖ అధికారి డి సమ్మిరెడ్డి తెలిపారు. మోర్తాడు మండలంలోని అన్ని పాఠశాలల నుండి ఒక ఉపాధ్యాయుడితో పాటు స్కావెంజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ పాఠశాల పరిశుభ్రతలో స్కావెంజర్లు పాత్ర కీలకమని, అలాగే పాఠశాలలో మొక్కలకు నీరు అందించాలని అన్నారు. అలాగే పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ ప్రభాకర్, డీకే జగదీశ్వర్, వేణుగోపాలరావు, రఘునందన చారి, శ్రీనివాస్, ఆర్పిఎం వేణుగోపాల్, వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, సిఆర్పిలు సాయిరాం, సురేష్, పరిమళ, 35మంది స్కావెంజర్స్ కూడా పాల్గొన్నారు.

## పెబ్బేర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు



అక్షర విజేత పెబ్బేర్

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ తహసిల్దార్. పెబ్బేర్.లోని చెలిమిల్లగ్రామంలో బుధవారం రోజున నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 342 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై వచ్చాయని తహసిల్దార్ అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళి గౌడ్ నాయబ్ తహశీల్దార్,గిర్దావర్. రాఘవేందర్ ఇతర రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 21న పటాన్చెరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**మైత్రి మైదానంలో భారీ ఏర్పాట్లు..**
**భారీ సంఖ్యలో హాజరుకానున్న విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు, అధికారులు..**




అక్షర విజేత పటాన్చెరు

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో భారీ స్థాయిలో యోగా దినోత్సవం వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో.. వివిధ శాఖల అధికారులు, యోగ నిర్వహణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మైత్రి మైదానంలో. యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ అనే పదం పరమాత్మతో మనస్సు యొక్క అనుసంధానం ఫలితంగా పరిపూర్ణమైన సమస్థితిని లేదా మానసిక సమతుల్యతను ూచిస్తుందని తెలిపారు. యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో కేసీఆర్‌ను కలుస్తాం టిఆర్ఎస్ నాయకులు




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డి పై సొంత పార్టీలో నాయకులు తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తంచేశారు. బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ జీవన్ రెడ్డి చర్యలతో ఆర్మూర్లో పార్టీ పతనమైందని కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జీవ న్ రెడ్డి అరాచకంగా వ్యవహరిస్తున్నారని ఆయనను ఇన్చార్జి బాధ్యతలు నుంచి తప్పించాలని వారు డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా జీవన్ రెడ్డి చేసిన అరాచకాలు అక్రమాలు సహించరానివని అన్నా రు. పలువురిని అక్రమ కేసులు పెట్టిం చి, బెదిరింపులు, భూకబ్జాలకు పాల్పడ్డారని అంతేగాక కార్యక ర్తలను సైతం జైలుకు పంపిం చారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమి చూడడం ఖాయమని అన్నారు. తప్పనిసరిగా ఆర్మూర్ ఇన్చార్జి మార్చాల్సిన అవసరం ఉంద ని అన్నారు. ఈ విష యమై తాము త్వరలో కేసీఆర్ కేటీఆర్ లను కలుస్తామని వారి పేర్కొన్నా రు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కెసిఆర్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తామని ఈ మేరకు తమ అందరం కలిసి త్వరలో వారిని కలుస్తామని సీనియర్ నేత, మాజీ కార్యదర్శి వెల్లడించారు.

## సిపిఐ నూతన కమిటీ ఎన్నిక.



అక్షర విజేత బెల్లంపల్లి

తాండూర్ మండలం మాదారం 5 ఇంక్లైన్ గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకొని సిపిఐ జిల్లా సమితి సభ్యులు.మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి. బ్యాంకుల ద్వారా పోడు భూములకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి సాగు చేసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మధ్యతరగతి రైతులకు పోడు పట్టాలు అందచేయాలని ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఇంకా రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తక్షణమే నిరుపేద రైతు లందరికీ పోడు పట్టాలు ఇచ్చి వారికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సిపిఐ గ్రామ నూతన కమిటీ ఎన్నిక**

జై నేని లక్ష్మి కార్యదర్శిగా పెరుగు శ్యాం కుమార్ సహాయ కార్యదర్శిగా బింగి సురేష్ కోశాధికారిగా ఎన్నిక చేయడం జరిగినది.

**కౌన్సిల్ సభ్యులుగా**

జంగాపల్లి చిన్నక్క. పూల వేణి సత్తమ్మ. బోర్లా కుంట దుర్గయ్య. సుంకరి శ్రీలత. సుంకరి భాగ్య. పూల వేణి శ్రీనివాస్. జంగంపల్లి రాజమణి. సోయం గంగక్క. జై నేని అంజలి. సుంకరి ప్రమీలత. ఎన్నుకోవడం జరిగినది.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ



అక్షర విజేత, మోర్తాడ్ :

మోర్తాడ్ స్థానిక మండల కేంద్రంలోని మండల పరిషత్ ఎస్సీ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పాలెం గ్రామానికి చెందిన వడ్ల శ్రీనివాస్ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా బుధవారం విద్యార్థులందరికీ 4000 రూపాయల విలువగల నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మగ్గిడి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విట్టల్, మానస, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగు దలకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాది

బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసాలు..
మెదక్ డి డబ్ల్యు ఓ హైమావతి..





అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:

పిల్లల ఎదుగు దళకు అంగన్వాడీ కేంద్రాల్లో అధించే ఆహారం వారి ఎదుగుదలకు బోధించే విద్య వారి భవిష్యత్తుకు మంచి పునాదులు వేస్తాయని మెదక్ డి డబ్ల్యు ఓ హైమావతి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేట మండలం బూరుగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులతో సమావేశం నిర్వహించారు.. అనంతరం మాట్లాడుతూ రెండున్నర నుండి 5 సంవత్సరాల లోపు బాల బాలికలను అంగన్వాడీలో చేర్పించడం ద్వారా బాలామృతం, పాలు, గుడ్లు తో పాటు ఒక పూట పోషకాహారంతో కూడిన భోజనం అందించడం వల్ల పిల్లల ఎదుగుదలకు ఇవి తోడ్పడతాయని తెలిపారు.. తెలుగు, ఆంగ్లం, గణితం కు సంబంధించిన ప్రాథమిక భావనలను ఆకర్షణీయమైనటువంటి చార్టులు , ప్లే కార్డులు, బొమ్మలు, శ్రవణ పరికరాలతో విద్యార్థులకు బోధించడం ద్వారా ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు విద్యాభ్యాసం సులువుగా అవుతుందని అన్నారు.. జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు బాలింతలకు ఒక పూట భోజనం, పాలు గుడ్లు బిడ్డ ఎదుగుదల కోసం అందించడం జరుగుతుందని తెలిపారు.. ఈ సందర్భంగా బూరుగుపల్లి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసాలు గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ్ సిడిపిఓ పద్మలత, సూపర్వైజర్ పుష్పలత, పోషణ కోఆర్డినేటర్ వెంకట్, అంగన్వాడీ టీచర్లు జి స్వరూప,అనందా, శాంతి,పార్వతి,అనిత గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటకు ఘనప సముద్రం చెరువు నీటి విడుదల

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





అక్షర విజేత, గణపురం:

గణపురం మండల కేంద్రంలో గణప సముద్రం సరస్సు నుండి ఖరీఫ్ పంటకు ఇరిగేషన్ అధికారులతో కలిసి నీటిని విడుదల చేసిన భూపాలపల్లి జిల్లా శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల పొలాలకు నీరు వెళ్లేందుకు కాలువల్లో సిల్ట్ తీయించాము.రైతులు ముందస్తుగా వరి నాళ్లు పోసుకొని వరి పంటలను వేసుకోవాలని సూచించారు. నీటిని ముందస్తుగా విడుదల చేయడంతో గణపురం రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పై దాడి కుట్రలో భాగమే

-మీడియా సమావేశంలోజిల్లా ఆర్ఎంపి, పిఎంపిల నాయకుల వెల్లడి




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

: తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ర్యాలీలో జరిగిన దాడి సంఘటన కుట్రలో భాగమేనని ఆర్.ఎం.పి,పి.ఎం.పి ల నాయకులు ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16న శాంతియుతంగా నిర్వహిస్తున్నా ర్యాలీలో జరిగిన సంఘటన తమకు ఆందోళన కలిగించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 429 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు శిక్షణ కల్పించి వైద్యులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ పి ఏం పిలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమలోని ఐక్యతను చూసి ఒర్వలేని కొందరు శాంతియుతంగా చేస్తున్నా ర్యాలీని భగ్నం చేసేందుకు కుట్రపూరితంగా కొందరు నాయకులు మహిళను రెచ్చగొట్టి తమ పైకి ఉసిగొల్పారని ఆరోపించారు. డిచ్ పల్లి మండల కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడుగా కొనసాగుతున్న అశోక్ పై మహిళ దాడి చేయడం హేయమైన చర్యని తాము ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తామంతా డాక్టర్ అశోక్ కు మద్దతుగా జిల్లా సీపీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో బోధన్ ఆర్ఎంపీ, పిఏంపిల అధ్యక్షులు రాజా గోపాల్ చారి, ఆర్మూర్ శ్రీనివాస్, చందు, సాయిలు, ఖలీల్,అజార్, మోస్రా గంగారెడ్డి, బొద్దుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ పర్యవేక్షించిన ఇల్లంతకుంట ఎంపీడీవో శశికళ



అక్షర విజేత ఇల్లంతకుంట:

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికై ఇల్లంతకుంట మండల స్థాయి సెలక్షన్స్ బుధవారం మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించగా ఇట్టి ఎంపికలను ఇల్లంతకుంట ఎంపీడీవో వై శశికళ పర్యవేక్షించారు. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశానికై మండలంలోని నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మండల విద్యాధికారి సిహెచ్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని పర్యవేక్షణలో ఈవెంట్స్ నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. శశికళ, ఎంఈఓ సిహెచ్. శ్రీనివాస్, హెచ్ఎం మేకల పావని, పంచాయతీ కార్యదర్శి అనిల్, వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ సంపత్ రావు, సాన బాబు, రాజు, సాబీర్, మామిడి శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు.



## ఏడు పాయల వనదుర్గాదేవి ఆలయానికి డోలు ను బహుకరించిన వంజరి బాలకిషన్



అక్షరవిజేత,పాపన్నపేట

ప్రసిద్ధ పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గాభవాని మాత అమ్మవారి ఆలయానికి పాపన్నపేట మండల మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, వంజరి సంఘం రాష్ట్ర నాయకులు, వంజరి బాలకిషన్ డోలు బహుకరించారు. బుధవారం బాలకిషన్ ఏడుపాయల అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులకు నూతన డోలు ను అందజేశారు. బాలకిషన్ కు ఆలయ పూజారులు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

## పోచమ్మ గుడి దగ్గర ఉన్న స్మశాన వాటికలో సరైన సౌకర్యాలు కల్పించాలి

**స్మశాన వాటికలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి**
**ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,**
**జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**




అక్షర విజేత బెల్లంపల్లి

ఏం సి పి ఐయూ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పోచమ్మ గుడి దగ్గర స్మశాన వాటికలో సరైన వసతులు లేక ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ గుడి దగ్గర స్మశాన వాటిక మాత్రం ఎలాంటి సౌకర్యాలకు నోచుకోవడం లేదని బెల్లంపల్లి నియోజకవర్గం లో నలుగురు ఎమ్మెల్యేలు మారి, ఐదవ ఎమ్మెల్యే బెల్లంపల్లి నియోజకవర్గం నుంచి గెలిచిన కూడా బెల్లంపల్లిలో పోచమ్మ గుడి దగ్గర స్మశాన వాటికలో ఎలాంటి సౌకర్యాలు ఏర్పరచకపోవడం అనేది చాలా విడ్డూరంగా ఉందని కోటి రూపాయలతో కాంపౌండ్ నిర్మించినప్పటికీ స్మశాన వాటికకు గేటు లేకపోవడం అనేది కూడా చాలా బాధాకరం అని ఇక్కడ ఒక వాచ్ మెన్ కూడా నియమించకపోవడం అనేది చాలా వింతగా విచిత్రంగా ఉందని బోరు వేసినప్పటికీ బోరును మరమ్మతులు చేయించకుండా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఎవరైనా చనిపోయి స్మశాన వాటికకు వస్తే, స్నానం చేద్దామని పక్కనే ఉన్న చెరువులోకి వెళ్లి స్నానం చేస్తే వివిధ చర్మ వ్యాధులు, రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే గారు గౌరవనీయులు గడ్డం వినోద్ వెంకటస్వామి గారు స్పందించి పోచమ్మ గడ్డ దగ్గరలో ఉన్న స్మశాన వాటికలో సరైన వసతులు ఏర్పాటు చేసి బెల్లంపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని ఎం సిపిఐ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

**ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కలిగి ఉండాలి.%ష్ట్ర బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ మహేందర్**



అక్షర విజేత బెల్లంపల్లి

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని బెల్లంపల్లి 2 టౌన్ పోలీసులు బుధవారం కాల్ టెక్స్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీద కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ట్రాఫిక్ నియమాలపై ఒక అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించే విధులను విద్యార్థులకు వివరించడమే కాకుండా, వారితో కలిసి ట్రాఫిక్ నియంత్రణను నిర్వహించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మరియు మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు వంటి కీలక అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే విధంగా వినూత్న ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి 2 టౌన్ ఏఎస్ఐ తిరుపతి, పోలీస్ కానిస్టేబుల్స్ గంగాధర్ , మల్లేష్ , ప్రభాస్, హెూంగార్డ్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## వినూత్నంగా ఏపిఎం పుట్టినరోజు వేడుకలు

అక్షర విజేత, మోర్తాడ్ :

కమ్మర్ పల్లి మండల ఐకెపి ఎపిఎమ్ కుంట గంగాధర్ బుధవారం పుట్టిన రోజు వేడుకలను ఐకెపి సిబ్బందితో కలిపి వినూత్నంగా నిర్వహించుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా కేకులు ఆర్భాటాలకు వృధా ఖర్చులు చేయకుండా పలువురు పేదలకు బియ్యం, పప్పులు, పండ్లు తోపాటు పలు నిత్యవసర వస్తువులను అందజేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ ఐఏఎస్ సూచనల మేరకు పుట్టినరోజులు సంబరాలకు వృధా ఖర్చులు చేయకుండా సంబంధిత డబ్బును వీలైనంతలో పేదలకు సహాయపడే రీతిగా చేయాలన్న సేవాభావంతో స్థానిక సిబ్బంది ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 16వ సెర్ప్ సంస్థ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ఫ్ సీఈఓ కలవడానికి వెళ్ళినప్పుడు బోకేలకు బదులు రూ. 1,016 డిచ్పల్లి లో ఉన్న మానవతా సదన్ అనాథ శరణాలయానికి పంపి సంబంధిత రసీదు ను సీఈఓ అందజేసినట్లు ఏపిఎం గంగాధర్ వెల్లడించారు. ఈ అంశం ప్రచారం కోసం కాకపోయినా ఆదర్శంగా నిలిచి పలువురు పేదలకు ఎంతో కొంత మేలు జరగాలన్న కోరు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంజి జనార్ధన్ సిసిలు శ్రీనివాస్, నవీన్ కుమార్, భలే రావు, భాగ్యలక్ష్మి, పీరియ అలేఖ్య, మహిళా సమాఖ్య ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.



# కందకుర్తి వద్ద గల త్రివేణి సంగమం నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన సిపి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

రెంజల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కందకుర్తి వద్ద గల త్రివేణి సంగమం నది పరివాహక ప్రదేశాల వద్ద భద్రత ఏర్పాట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి ప్రసన్న సందర్శించి భద్రతా చర్యల గురించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షా కాలం భారీ స్థాయిలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిజామాబాదు, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలని నీటి పరివాహక ప్రాంతాల్లో మరియు నదులు, కాలువల ప్రాంతాలలో ప్రజలు వారి మొక్కులు తీర్చుకోవడానికి , స్నానాలు చేయడానికి వస్తుంటారని తెలిపారు. ప్రజల భద్రత నేపథ్యంలో నదీ స్థలాలలో గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎసిపి లకు, సి ఐ లకు, ఎస్ హెచ్ఓ, ఎస్ ఐలకు ఆదేశాలు జారిచేయడం జరిగింది. ఇందులో భాగంగా కందకుర్తీ వద్ద గల త్రివేణి సంగమం ఘాటుకు తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రజలు చాలా మంది వస్తూ ఉంటారని, త్రివేణి సంగమం నదిలో స్నానం చేయడానికి అని నీటి లోనికి లోపలికి వెళు తూ ఉంటారని, వారు అనుకోకుండా నది లోపలికి వెళ్ళిపోయిన అనంతరం వారికి ఈత రాకపోవడం వలన నదిలో మునిగి పోయే అవకాశం ఉందని తెలిపారు. నది పరివాహ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య త్రివేణి సంగమం వద్ద గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని , ఘాట్ల వద్ద ప్రమాదాలు నివారణకు భారికేడ్లు తదితర భద్రతా చర్యలు చేపట్టాలని రెంజల్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకు సూచించారు. అలాగే స్నానాల ఘాట్ల వద్ద ప్రమాద గటికలను గుర్తించి ఆ ప్రాంతంలో అటు వైపు ఇటు వైపు త్రాడు తో కటీ వేయాలని, అట్టి త్రాడు దాటి ఎవరు ముందుకు వెళ్ళారాదని తెలిపే విధంగా ఏర్పాట్లు చేయాలనీ , ప్రమాద గటికల చిహ్నాంలు ఫ్లెక్సీ రూపంలో తయారు చేసి ఉంచాలని తెలియజేయ డమైనది. ఈ సందర్భంలో బోధన్ ఎసిపి పి. శ్రీనివాస్, బోధన్ రూరల్ ఇన్స్పెక్టర్ డి.విజయ్ బాబు, రెంజల్ ఎస్ ఐ కె. చంద్ర మోహన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభకు - ప్రాఫిట్ షూ కంపెని ప్రోత్సాహక పురస్కారాలు

**ప్రభుత్వ పాఠశాలలో మెరిసిన మట్టిలో మాణిక్యాలు.**
**బాగా చదవాలి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి**
**రవి కుమార్ (ఎస్ఐ)సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు,ట్రాఫిక్ ఖమ్మం**



అక్షర విజేత ఖమ్మం:

ఖమ్మం పట్టణం నందు గల ప్రాఫిట్ షూ కంపెని షోరూం నందు, ప్రాఫిట్ షూ కంపెని వారి సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా తెలుగు రాష్ట్రాలలోని ప్రతి జిల్లా స్థాయిలో 2024 -2025 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను మరియు విద్యార్థులను ప్రోత్సహించిన ప్రధాన ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఆత్మీయంగా సత్కరించి ప్రోత్సాహ బహుమతులు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రవి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మెరిసిన ఈ విద్యాకుసుమాలు సమాజంలో ప్రతి ఒక్కరికి ఆదర్శం అని, విద్య ద్వారానే సమాజ స్థితిని,గతిని మార్చవచ్చని తెలిపారు. పేదరికం అభివృద్ధి కి అడ్డు కాకూడదు అని , కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. నేడు ఉన్నత స్థితిలో ఉన్న వారందరూ ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారని గుర్తు చేశారు, అలాగే ఇలాంటి బృహత్తర కార్యానికి శ్రీకారం చుట్టిన ప్రాఫిట్ షూ కంపెని అధినేత బి.ఎస్ కోటేశ్వరరావు అందరికీ ఆదర్శం అని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎంతో చక్కని ప్రతిభకు ప్రోత్సాహం అందించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రాఫిట్ షూ కంపెని సమాజ సేవలో ప్రతి సందర్భంలో ముందుంటుందని కరోనా, వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సమాజంలో మేము సైతం అంటూ ప్రత్యేకమైన స్థానంలో వారు సమాజ సేవ కార్యక్రమాలు నిత్యం నిర్వహిస్తూ ఉండటం గర్వించదగ్గ విషయం అని తెలిపారు.

అంతేకాకుండా బిఎస్ కోటేశ్వరరావు బాలల హక్కుల పరిరక్షణ కోసం, ఆపదలో ఉన్న భారత రక్షణ కొరకు విజయవాడ వేదికగా ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రథమ స్థానం విద్యార్థి తూము దుర్గ భవాని 593/600 మహాత్మ జ్యోతి పూలే బాలికల హై స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ జలగం నగర్ హై స్కూల్ విద్యార్థి పచ్చవా వెన్నెల 581/600 ఖమ్మం జిల్లా ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆత్మీయంగా సత్కరించి జ్ఞాపిక, సర్టిఫికెట్ మరియు కళాశాల బ్యాగు, ఒక జత షూ, ఓ విజేత ఆత్మ కథ పుస్తకం,నోట్ బుక్స్ ఇతర విద్యా ప్రోత్సాహ బహుమతులు అందించడం జరిగింది. తదనంతరం విద్యార్థులను ప్రోత్సహించి ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను గుర్తించి వారిని అభినందించి ఆత్మీయంగా సత్కరించి వారికి ప్రోత్సాహ బహుమతులు అందించడం జరిగింది.ఖమ్మం జిల్లా ప్రథమ స్థానం

తూము దుర్గ భవాని593 మార్కులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి ని, పచ్చవా వెన్నెల581 మార్కులు, జిల్లా ద్వితీయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంసన్ ని ఆత్మీయంగా అభినందించి సత్కరించడం జరిగింది. ప్రాఫిట్ షూ కంపెనీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టీచర్లు, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాఫిట్ షూ కంపెని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**సిసి రోడ్లు, యూజీడి పనులకు శంకుస్థాపన**



అక్షర విజేత పటాన్చెరు

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పాత్రికేయుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం జిఎంఆర్ మోడల్ జర్నలిస్ట్ కాలనీ లో 50 లక్షల రూపాయల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, యూజీడి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం రెండు సంవత్సరాల క్రితం వందమంది జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఆయా కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలతో పాటు 60 లక్షల రూపాయల సొంత నిధులతో ఆరోగ్య భీమాను సైతం అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకుని వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, జంగారెడ్డి, రామచందర్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల సహకారం అభినందనీయం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**గుమ్మడిదల, అన్నారం గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం**

అక్షర విజేత పటాన్చెరువు



గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు పరిశ్రమల యాజమాన్యాలు తమ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా మౌలిక వసతులు.. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కేంద్రమైన గుమ్మడిదలలో హానర్ లాబ్స్ సౌజన్యంతో 15.50 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు, యుజిడీలను ప్రారంభించారు. అనంతరం గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామంలో మోల్డ్ టెక్ పరిశ్రమ సౌజన్యంతో ఒక కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే ప్రతి కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా.. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల భవనాలను ఆధునిక వసతులతో తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పురాతన భవనాల స్థానంలో ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్సార్ నిధులతో నూతన భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేపడుతున్న సంస్కరణల మూలంగా.. అడ్మిషన్లు సైతం దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. పోటీ పరీక్షలతో పాటు రాష్ట్ర జాతీయ పరీక్షల్లోనూ ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ ప్రవీణ విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# అసాంఘిక కార్యకలాపాలు అరికట్టాలి



**అక్షరవిజేత,మోతె :**

మండలం లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలని ఎస్పీ నరసింహ అన్నారు బుధవారం మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్లో తనిఖీలలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ నరసింహ మోతె పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిషెప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని పారదర్శకంగా పని చేయాలని, బాధితులకు సత్వర సేవలందించాలని ఆదేశించారు, నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అన్నారు. బ్లూ కొట్ విధులు, పెట్రో కార్ విధులు ప్రధానమైనవి సంఘటన స్థలాన్ని త్వరగా చేరుకుని ప్రాథమికంగా బాధితులకు బరోసా కల్పించాలి సూచించారు. కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలియ జేశారు జట్టుగా పనిచేస్తూ లక్ష్యంతో ముందుకెళ్తే పోలీసు అనుకున్న విజయాలను సాధించవచ్చునని తెలిపారు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర్యలు లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు బెట్టింగులు, జూదం లాంటివి లేకుండా చూడాలని కోరారు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని. జాతీయ రహదారి వెంట భద్రతను బలోపేతం చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రజలు అత్యాశకు పోవద్దని సైబర్ మోసాల బారిన పడుద్దనిఏది ఊరికే రాదు అని గ్రహించాలని అపరిచితులు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు అడిగిన, బహుమతులు, తక్కువ వడ్డీ రుణాలు, ప్రభుత్వ పథకాలు అంటూ ఆశ చూపితే సైబర్ మోసగాడు అని గుర్తించాలని సూచించారు ప్రయాణ సమయంలో జాగ్రతగా ఉండాలి మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని నిర్లక్ష్యంగా ఉండవద్దని, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని వ్యవసాయ పనులకు వాహనాలను నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మోతె పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిశుభ్రత పారిశుధ్యం పై శిక్షణ



**అక్షర విజేత, మోర్తాడ్:**

మండలంలోని అన్ని పాఠశాలలో పరిశుభ్రత, పారిశుధ్యం కొరకు పనిచేస్తున్న స్కావెంజర్ లకు వారు పాఠశాలల్లో ఏ విధంగా పనిచేయాలో సూచనలు సలహాలు విధులు బాధ్యతలు గురించి మండల స్థాయిలో బుధవారం శిక్షణ మండల అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల విద్యాధికారి ఆంధ్రయ్య మాట్లాడుతూ పాఠశాలకు ఉపాద్యాయులు ఎంత అవసరమో పారిశుధ్య కార్మికుల సేవలు అంతకన్నా ఎక్కువ అవసరమని గుర్తు చేశారు. స్కావెంజర్స్ లేకపోతే పాఠశాల ఆవరణలు గానీ, తరగతి గదులు గానీ శుభ్రంగా ఉండవని వారి అవసరాన్ని ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అన్ని విషయాలను పాటిస్తూ విద్యార్థులు, ఉపాద్యాయులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనాభ్యాసన జరిగేలా చూడాల్సిన బాధ్యత స్కావెంజర్స్ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పారిశుధ్య కార్మికులు స్కావెంజర్స్ , సిఆర్పి లు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికతనిఖీ

## నాణ్యతతో కూడిన పోషకాహారం అందించాలి. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్.



**అక్షరవిజేత,మోతె :**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలోని డ్రెస్సింగ్ రూమ్, మెయిన్ డ్రగ్స్ స్టోర్ , ఫార్మసీ, ప్రసూతి గది, ఆపరేషన్ థియేటర్ పరిశీలించారు.ఎ ఏం సి రిజిస్టర్ ను ఈ డి డి నమోదు వివరాలు పరిశీలించారు, నమోదు చేసిన తేదీ ప్రకారం గర్భిణీలను ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రసవల్ల కోసం తీసుకుని వెళుతున్నారా లేదా అడిగారు. ఏఎన్ఎం నాగలక్ష్మి కి జిల్లా కలెక్టర్ స్వయంగా ఫోన్ చేసి ప్రసవాలు ఎక్కడ జరిగినవో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు చేయడం జరిగిందని, బాబు పుట్టాడని, తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని, ఏఎన్ఎం కలెక్టర్ కు వివరించింది. ప్రసవం తరువాత ఇమినైజేషన్ టైం ప్రకారం జరగాలని కలెక్టర్ తెలిపారు. ఇన్ పేషెంట్ వార్డులను పరిశీలించి ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ ఆసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు గురించి, ఓపి వివరాలను డాక్టర్ బిందు ను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూమ్ను పరిశీలించి మందులు కొరత లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు, ఆసుపత్రిలోని కారిడారులో ఉన్న మందు డబ్బాల వలన రోగులకు ఇబ్బందిగా ఉండటం చూసి ,రేపు సాయంత్రానికల్లా ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సీతారాం నాయక్, డిఇఓ జ్యోతి, ఫార్మసిస్ట్ విజయశ్రీ, లేబరేటరీ ఇన్చార్జి నిర్మల, ఎంపీడీవో ఆంజనేయులు ఉన్నారు.అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ పరిశీలించారు పాఠశాలలో పిల్లల సంఖ్యను పెంచాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల పరిసరాలతో పాటు, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచాలని మెనూ ప్రకారం పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించాలని, పాఠశాలలో యూనిఫామ్స్ పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పిల్లలకు మధ్యాహ్నం భోజనం లో భాగంగా తయారు చేసిన ఆహార పదార్థాలను కూరలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు, గ్రామాలలోని పిల్లలు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట టీచర్ లక్ష్మి కామేశ్వరి కుట్ల ఎల్లమ్మ సుశీల పాల్గొన్నారు.అనంతరం మండల కేంద్రంలోని మోతే -1 అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు, పిల్లలతో కలెక్టర్ ముచ్చటించారు. పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో తయారుచేసిన పోషకపదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. అమ్మబాట అంగన్వాడి బాట కార్యక్రమం ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు, అంగన్వాడి వద్ద గల మురికి కాలువ చెత్తతో నిండి ఉండటాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే పంచాయతీ సిబ్బంది ద్వారా పరిశుభ్రపరచాలని ఎంపీడీవో ఆంజనేయులు కు ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. ముందుగా కిచెన్ రూమ్ లో చెక్ చేశారు, పిల్లలకు అందిస్తున్న కూరగాయల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గదిలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ స్థితిగతులను తెలుసుకున్నారు. టాయిలెట్స్ ఎప్పుడు పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. అనంతరం పాఠశాల టెర్రస్ పై భాగాన్ని పరిశీలించి నీళ్లు నిలిచి ఉండటం పట్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో పెద్దదైన సోప్ పీట్ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులు కలెక్టర్ ఆదేశించారు. పిల్లలు తక్కువగా ఉండటం పై కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువులు విత్తనాల పట్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. ఎరువుల షాపు నందు పెద్దరాఔజు తండా నుండి వచ్చిన రైతు బానోతు శ్రీను తీసుకుంటున్న ఎరువుల ను అడిగి తెలుసుకున్నారు.

## నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గా నియమితులైన అనసూయ సీతక్కను హైదరాబాదులోని మంత్రి క్యాంప్ ఆఫీసులో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రూరల్ నియోజకవర్గం, నిజామాబాద్ జిల్లా గురించి, పార్టీ బలోపితం , ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇన్చార్జి మంత్రి అనసూయ సీతక్కతో నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి చర్చించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చనిపోతే వారసులకు ప్రొసీడింగ్ ఇవ్వాలి

**దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు మృతిచెందిన సందర్భాలలో వారి కుటుంబ సభ్యులకు ఆ ఇళ్లపై హక్కును గుర్తించి ప్రొసీడింగులు ఇవ్వాలని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఇలాంటివి ఇప్పటికే ఎన్నో చోట్ల చోటు చేసుకుంటున్నాయని, మృతుల కుటుంబాలు మున్సిపల్ కార్యాలయాలు, మండల, తహసీల్దార్ జిల్లా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాయని తెలిపారు. ఏడాది నుంచి సంత ప్రొసీడింగ్‌లు ఇవ్వకపోవడం వల్ల బాధిత కుటుంబాలు తీవ్ర అవస్థలు ఎదుర్కొం టున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ద్వారా నిర్మించిన ఇళ్లు నిజంగా వారసులకు వెళ్లాలం టే, వారికి అధికారిక ధృవీకరణ పత్రాలు (ప్రొసీడింగులు) ఇవ్వాలని కోరారు. లబ్ధిదారుడు చనిపోయిన తర్వాత వారి ఇంటిపై కుటుంబ సభ్యులకు హక్కు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని ఇబ్రహీంపట్నం నియోజక వర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పరిష్కరించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా, ఇంటి నిర్మాణంలో 400 స్క్వేర్ ఫీట్ కన్నా తక్కువగా ఇళ్లు నిర్మించవద్దని, ప్రభుత్వం నిర్దేశించిన 600 స్క్వేర్ ఫీట్ మేరకు నిర్మించాల్సిందిగా నిబంధనలు మారాలని కూడా డిమాండ్ చేశారు.

# ఆయిల్ పామ్ ద్వారా అత్యధిక లాభాలు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ఆయిల్ పామ్ సాగు చేయటం ద్వారా అత్యధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారంజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చివ్వెంల మండలము బి.చందుపట్ల గ్రామం లో గల మార్కాల వెంకట రెడ్డి ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగు వివరాలను, వారి క్షేత్రం లో ఆయిల్ పామ్ తో పాటు మామిడి, కొబ్బరి, అన్నీ రకాల పండ్లు, నాటు కోళ్ళు మరియు గొర్రెల లను సమీకృత పద్ధతిలో సాగు విధానం గురించి రైతు నుండి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయిల్ పామ్ సాగులో తీసుకోవాలిసిన యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. జిల్లా లో ఆయిల్ పామ్ గెలల కోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకై అంధిస్తున్న ప్రోత్సాహకాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయిల్ పామ్ ను సాగు చేయవలసిందిగా జిల్లా రైతులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో నాలుగేండ్ల క్రితం సాగు చేసిన ఆయిల్ పామ్ పంట చేతికి వస్తుండడం అలాగే గెలల ధర భారీగా పెరగడంతో రైతుల్లో నూతన ఉత్సాహం నెలకొంటోందని ఇన్నాళ్లు ఎప్పుడో నాలుగేళ్ళకి వచ్చే పంట కోసం ఇప్పటినుండే కష్టపడి సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఇప్పుడు ఆయిల్ పామ్ ను సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నారని దీంతో జిల్లాలో సాగు పెరుగుతున్నదని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 4885 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవుతుందని ఆయిల్ పామ్ పథకంలో పెట్టిన టార్గెట్ లో ఇప్పటి వరకు సుమారు 400 ఎకరాల్లో తాజాగా పంట చేతికి వస్తుండడంతో పంటను చూసిన ఇతర రైతులు ఆయిల్ పామ్ సాగుకు ఆకర్షితులవుతున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిం చేందుకు పలు చర్యలు తీసుకుంటోందని దిగుబడి వచ్చేంత వరకు అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. వరి, పత్తి పంటలతో పోల్చితే రైతులు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో మంచి లాభాలు సాధించే అవకాశం ఉందని దీంతో గత నాలుగేండ్లుగా జిల్లాలో ఆయిల్ పామ్ గణ నీయంగా పెరుగుతోందనిఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 ఏండ్ల వరకు దిగుబడి వస్తుందని నాటిన నాలుగో యేడు నుంచి పంట చేతికి వస్తుందని మొదటి నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నదని కలెక్టర్ అన్నారు.మొదటి మూడేండ్లు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవ చ్చని నాలుగోయేడు నుంచి పంట ఎకరాకు కనీసం 8-10 టన్నులకు తక్కువ కాకుండా దిగుబడి వస్తుందని చెట్టు పెరిగే కొద్దీ మెలకువలు పాటిస్తూ 15 నుంచి 20 టన్నుల వరకు దిగుబడి రాబట్టవచ్చని తెలిపారు.

## వరికి ప్రత్యామ్నాయ పంటలు పై రైతులు శ్రద్ద పెట్టాలి సమీకృత వ్యవసాయ సాగు పద్దతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**ఆయిల్ పామ్ కు ప్రోత్సాహం..**

వరి, ఇతర సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా రైతులకు లాభాలు తెచ్చిపెట్టే ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని అన్నారు.నూనె వినియోగానికి తగినట్టు పంట లేకపోవడంతో ఏటా దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది కాబట్టి ఫలితంగా ఆదాయం కోల్పోవడంతో పాటు అధిక ధరలకు నూనెలను కొనుగోలు చేయాల్సి వస్తున్నదని దీనిని నివారించేందుకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందించేందుకు రాష్ట్రంలో 2020-21 నుంచి ఆయిల్ పామ్ మిషన్ కొనసాగుతోందని అన్నారు. రైతులకు రాయితీలు ఇచ్చి సాగును ప్రోత్సహిస్తున్నారని ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగేండ్లలో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ప్రభుత్వం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం చేయటం జరుగుతుందని మార్కెట్ లో రూ.193 నుంచి రూ.200 ఉండే ఆయిల్ పామ్ మొక్కలను సబ్సిడీతో రూ.20కే రైతులకు అందిస్తోందని అలాగే డ్రిప్ సౌకర్యం కల్పించేందుకు యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోందని ఒక ఏకరానికి మొత్తం రాయితీ గా రూ. 50,918/- ప్రభుత్వం అంధిస్తున్నదని ఈ సందర్బంగా కలెక్టర్ తెలిపారు.తుంగతుర్తి మండలం కేశవపురం గ్రామానికి చెందిన శివారులో తూము వెంకన్న, తూము సత్యనారాయణ 14 ఎకరాల విస్తీర్ణంలో గత మూడు సంవత్సరాల క్రితం ఆయిల్ ఫామ్ సాగు చేయగా మొదటి కోతను 13.06.2025 న కోశారని పంటను తుంగతుర్తి మండల కేంద్రంలో పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో రైతు నేరుగా విక్రయించాడని మొదటి కోత లోనే పది టన్నులు దిగిబడి రావడంతొ రైతులు సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం టన్ను ధర 18 వేల 748 రూపాయలు ఉండగా పది టన్నులకు గాను ఆ రైతుకు లక్ష 87 వేల రూపాయలు రావడంతొ ఆనంద పడుతున్నారని అధికారులు కలెక్టర్ కి వివరించారు.

ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఉద్యానవన డివిజన్ అధికారిణి స్వాతి, మండల ఉద్యానవన అధికారి మహేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు , పతంజలి కంపెనీ ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి అనవసర జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత పనుల కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com